

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


హోం మంత్రి అనితకు మంత్రి లోకేష్ ధన్యవాదాలు

6

బందరులో నేడు స్వచ్ఛతా హీ సేవ

- హాజరవుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు, అధికార్లు

7

# గ్రీన్ ఎనర్జీ హబ్‌గా సీమ!



రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తా. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తిద్వారా సీమ యువతకు ఇబ్బడిముబ్బడి ఉద్యోగావకాశాలు. రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి ఎకరాకూ సాగునీరిచ్చే పూచీ నాది. కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేస్తాం. వచ్చే దీపావళినుండి సూపర్ 6 పథకాల్లో భాగమైన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలుచేసి మీ ఇంట్లో దీపం వెలిగిస్తాం. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు రూపుమాపి.. ప్రజా సంక్షేమాన్ని పరిఢవింపచేసే బాధ్యత నాది.

- పుచ్చకాయలమాడలో సీఎం చంద్రబాబు





- కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు
- జిల్లా సర్వముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తితో ప్రతి ఎకరాకూ సాగునీరు
- దీపావళి నుండి ఉచిత గ్యాస్ హామీ అమలు
- డీఎస్సీ పరీక్షలు పూర్తైన వెంటనే టీచర్ పోస్టుల భర్తీ
- రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి పెన్షన్ల పంపిణీ
- పుచ్చకాయలమాడ గ్రామాన్ని ఆదర్శ తీర్చిదిద్దుతా
- 'పేదల సేవలో' ప్రకటించిన సీఎం చంద్రబాబు
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛనుల అందజేత

2 లో

## త్వరలో కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ పూర్తి



- హోం మంత్రి అనిత వెల్లడి
- slprb.ap.gov.in వెబ్సైట్‌లో పూర్తి వివరాలు
- రకరకాల కారణాలతో నిలిచిన ఎంపిక ప్రక్రియకు కూటమి ప్రభుత్వ చొరవతో మోక్షం

6

## పట్టా భూమి రీసర్వేలో గ్రామకంఠంగా నమోదు

- గ్రామస్థుల వద్ద రూ.3 కోట్లు అప్పుచేసి పరారయ్యాడు
- 38వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"లో విన్నపాలు
- ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని మంత్రి భరోసా



- వివరాలు 4 లో..

## రేషన్ కార్డులపై కంది పప్పు, పంచదార

- కిలో కందిపప్పు రూ.67, అరకిలో పంచదార రూ.17
- 1.48 కోట్ల మందికి లబ్ధి
- రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



6

## అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- గ్రీవెన్స్‌ను జీరో స్థాయికి తీసుకురావాలి
- ప్రజలను పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు
- ఈ నెలాఖరుకు ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్ పూర్తిచేయాలి
- పొలాలతో పాటు ఇళ్లు, స్థలాలకు కూడా జియో ట్యాగింగ్ తెస్తాం
- త్వరలోనే రెవెన్యూ సదస్సులు.. రీ సర్వేలో పొరపాట్లను సరిదిద్దుతాం
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్



5

## మంగళగిరిలో స్కిల్ సెన్సస్ ఆరంభం

- పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన మంత్రి లోకేష్ నియోజకవర్గం
- ఇంటింటికీ తిరిగి నైపుణ్య గణన చేస్తున్న యంత్రాంగం
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఉపయోగపడనున్న స్కిల్‌సెన్సస్



8

చైతన్యరథం

# గ్రీన్ ఎనర్జీ హబ్‌గా సీమ!



పత్తికొండ (చైతన్య రథం): 'రాయలసీమ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తాం. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తిద్వారా రాయలసీమ ప్రాంతంలో యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయి. రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేస్తాం. వచ్చే దీపావళి పండుగనుండి సూపర్ 6 పథకాల్లో భాగమైన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసి మీ ఇంట్లో దీపం వెలిగిస్తాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రకటించారు. కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకర్గం పుచ్చకాయలమాడలో పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా సామాజిక భద్రతా పింఛన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పింఛను అందించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు.

## ఏ రాష్ట్రంలో లేనివిధంగా పింఛన్ల అందజేత

'ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఏపీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛను రూ.4 వేలు అందిస్తున్నాం. ఎన్టీఆర్ తొలిసారి రూ.35లతో పింఛన్లు ప్రవేశ పెట్టారు. 1996లో నేను రూ.75కు పెంచాను. 2014లో మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక రూ.200 ఉన్న పింఛన్‌ను వెయ్యి రూపాయలకు పెంచి తర్వాత రూ.2 వేలు చేశాను. కానీ గత ప్రభుత్వం ఏడాదికి రూ.250 చొప్పున వెయ్యి పెంచడానికి 5 ఏళ్ళ సమయం తీసుకుంది. పింఛన్లను పంపిణీ చేసేందుకు అధికార యంత్రాంగం మొత్తం 1న ఉదయమే పేదల సేవలో నిమగ్నమయ్యేలా చర్యలు తీసుకున్నాం. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 65 లక్షలమంది లబ్ధిదారులకు 12,580 కోట్లు చొప్పున ఏడాదికి 34 వేల కోట్ల రూపాయల పింఛన్లను పేదవారికి పంచి వారి ముఖాలలో చిరునవ్వులు చూస్తున్నాం' అని చంద్రబాబు వివరించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి ఉత్సాహంగా, స్వచ్ఛందంగా హాజరైన ప్రజలను చూసి. 'గత ప్రభుత్వంలో సీఎం మీటింగ్ అంటే పరదాలు కట్టేవారు. చెట్లు కొట్టేసేవారు. గతంలో సీఎం మీటింగ్ అంటే ప్రజలకు నరకం కనిపించేది' అని చంద్రబాబు చత్కరించారు.

## ఆర్థిక అసమానతలు నియంత్రిస్తా..

'ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చడమే కాదు. ఆర్థిక అసమానతల నియంత్రణకు కృషి చేస్తున్నాం. పెన్షన్ల తరహాలోనే ప్రభుత్వ ఉద్యోగులందరికీ 1నే జీతాలు సక్రమంగా ఇస్తున్నాం. రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. వందరోజుల ప్రణాళికలో అనేక కార్యక్రమాలు చేపట్టి లక్ష్యాలు సాధించాం. పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. రూ.15కే టిఫిన్‌తోపాటు రెండు పూటలా భోజనంపెట్టి పేదవాడి కడుపు నింపుతున్నాం. యువత నైపుణ్యానికి పదునుపెట్టి మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ సెన్సెస్ సెంటర్లు నెలకొల్పుతాం. 1995లో తాను సమైక్యాంధ్ర సీఎంగావుండి హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశా. ఏపీని ఆ స్థాయికి తెచ్చేందుకు అందరి సహకారంతో కృషి చేస్తా. 1995 తరహాలోనే ప్రస్తుతం అధికారులను, రాజకీయ నాయకులను పరుగులు పెట్టించి పనులు చేయిస్తా'నని చంద్రబాబు ఉత్సాహంగా ప్రకటించారు.



- కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు
- జిల్లా సర్వముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తితో ప్రతి ఎకరాకూ సాగునీరు
- దీపావళి నుండి ఉచిత గ్యాస్ హామీ అమలు
- డీఎస్సీ పరీక్షలు పూర్తైన వెంటనే టీచర్ పోస్టుల భర్తీ
- రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి పెన్షన్ల పంపిణీ
- పుచ్చకాయలమాడ గ్రామాన్ని ఆదర్శ తీర్చిదిద్దుతా
- 'పేదల సేవలో' ప్రకటించిన సీఎం చంద్రబాబు
- లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛనుల అందజేత

## 90 శాతం రాయితీతో డ్రిప్

డ్రిప్ సౌకర్యం ద్వారా 90 శాతం సబ్సిడీతో బిందు, తుంపర్ల సేద్య పరికరాలను రైతులకు మళ్ళీ ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. 'ధాన్యం రైతులకు రూ.1670 కోట్లు గత ప్రభుత్వం అప్పుపెడితే.. ఎన్డీయే ప్రభుత్వం చెల్లించి రైతాంగాన్ని ఆదుకుంది. వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతాఇంతా కాదు. ప్రజలకు సేవలందించడంలో నిర్వీర్యమైంది. ప్రస్తుత ప్రభుత్వం అధికారులతో సమర్థంగా పనిచేయిస్తుంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు భర్తీకి డిసెంబర్ నెల ఆఖరుకు పరీక్షలు నిర్వహిస్తున్నాం. అవి పూర్తయిన వెంటనే కొలువులిచ్చే బాధ్యత తీసుకుంటాం.

చదువుకున్న నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నాం. యువత ఆసక్తి మేరకు సంబంధిత రంగాలలో నైపుణ్యం గల శిక్షణనిచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో 7.5 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో 50శాతం సమస్యలు భూసంబంధిత సమస్యలే అర్జీల రూపంలో వస్తున్నాయి. వీటికి తెరదించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజల భూముల సరిహద్దులు చెరిపేశారు, వాటిని సరిచేస్తున్నాం. భూములన్నింటినీ రీసర్వే చేయించి ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తా'మని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## ప్రాజెక్టులు పూర్తికి చేసి నీళ్లిస్తా..

'పోలవరం పూర్తి చేయడంతోపాటు కృష్ణా డెల్టాలకు నీళ్లుతెచ్చి.. అక్కడి నుండి శ్రీశైలం ద్వారా రాయలసీమకు తరలించి కరువు సమస్య లేకుండా చూస్తాం. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌లో గేటు కొట్టుకుపోతే ఇక్కడి నుండే పర్యవేక్షించి మంత్రులను, అధికారులను మన రాష్ట్రంలో నిపుణులైన ఇంజనీర్ కన్నయ్యనాయుడును అక్కడికి పంపించి గేటును పునరుద్ధించడంతోపాటు నీళ్లు వృధాకాకుండా అరికట్టగలిగామన్నారు.

పెండింగ్‌లో ఉన్న గుండ్రేవుల, గురు రాఘవేంద్ర, ఆర్డీఎస్ ప్రాజెక్టులను పూర్తి చేసి, సీమను సస్యశ్యామలం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. ఉచిత ఇసుకను ఈనెల 15నుండి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తున్నామని, స్థానిక అవసరాల మేరకు నదులు, వాగుల్లోని ఇసుకను ప్రజలే సొంతంగా తీసుకెళ్ళొచ్చ'ని చంద్రబాబు వివరించారు.

## ఇండస్ట్రియల్ హబ్‌గా ఓర్వకల్లు

'కర్నూలు నుండి బళ్లారి వరకు జాతీయ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. కర్నూలు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తాం. ఓర్వకల్లును ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తాం. నూతన మద్యం పాలసీ విధానాన్ని తీసుకొచ్చి కల్తీ మద్యాన్ని అరికట్టాం. మద్యం విధానంలో శెట్టిబలిజ, ఈడిగ, గౌడలకు 10శాతం రిజర్వేషన్లు కల్పించాం.

భారతదేశంలో ఆంధ్రను అగ్రగామిగా నిలిపేందుకు స్వర్ణాంధ్ర 2047 ప్రణాళిక తెస్తున్నాం. తెలుగువారు ముందు ఉండాలన్నదే నా లక్ష్యం. టెక్నాలజీ జీవితంలో పెనుమార్పులు తీసుకొస్తుంది. డ్రోన్ టెక్నాలజీ ద్వారా ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి పరిష్కరించే దిశలో ప్రయత్నిస్తామన్నాం' అని సీఎం చంద్రబాబు వివరించారు.

## పంచాయతీలకు మహర్దశ

'ఒకే రోజున 13,380 గ్రామసభలు నిర్వహించిన ఏకైక రాష్ట్రం ఆంధ్ర. 4,500 కోట్ల రూపాయలతో పనులు మంజూరు చేసి ప్రారంభించాం. గత ప్రభుత్వం రూ.990 కోట్ల రూపాయల పంచాయతీ నిధులను మళ్ళిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చాక విడుదల చేశాం. దీంతో కేంద్రం నుండి రూ.1200 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించేందుకు కేంద్రం వాటా ఇస్తోంది. రాష్ట్ర వాటా నిధులు కేటాయించి ఇంటింటికీ కుళాయి ద్వారా 3 ఏళ్లలో నీరు ఇస్తాం. ప్రతి ఇంటికీ కరెంట్, కుళాయి, సిలిండర్, టాయిలెట్ ఉండాలి. ఇళ్లు లేనివారికి సొంతిల్లు కట్టించి ఇస్తాం. రాయలసీమలో చిన్న పరిశ్రమలను ప్రోత్సాహిస్తా'ని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

### గత పాలకుల తప్పులు.. ఇప్పుడు శాపాలు

'నేను సీఎంగా బాధ్యతలు తీసుకునే నాటికి ఖజానాలో చిల్లి గవ్వలేదు. రూ.10 లక్షల కోట్లు అప్పు మాత్రం ఉంది. ఇందుకు ప్రతినెలా లక్ష కోట్ల రూపాయల వడ్డీ చెల్లిస్తున్నాం. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ వినూత్న ఆలోచనలతో బయటపడేందుకే ప్రభుత్వం కృషి చేస్తోంది. గత ప్రభుత్వ పాలకుల తప్పులు ఇప్పుడు శాపాలుగా మారాయి.

పత్తికొండ ప్రాంతంలో హంద్రీనీవా ప్రధాన కాల్వనుంచి అన్ని చెరువులకు నీళ్లు ఇవ్వాలని మునుపటి ప్రభుత్వంలోనే లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకనుగుణంగా ప్రాజెక్టు పనులు ప్రారంభించి పూర్తి చేసినప్పటికీ.. గత ప్రభుత్వం ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేకపోయింది. వేదవతి, గురురాఘవేంద్ర, కెసి కెనాల్, గుండ్రేవుల ప్రాజెక్టులను అభివృద్ధి చేసి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేందుకు చర్యలు మొదలయ్యాయి. అలాగే హంద్రీనీవా నీళ్లు పుచ్చకాయలుమాడ గ్రామానికి ఇస్తాం' అని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## సంతృప్తినిచ్చింది!



అమరావతి (చైతన్య రథం): పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అద్భుతంగా జరిగింది. 1నే 98 శాతం మంది లబ్దిదారులు ఇంటివద్దనే పింఛను అందుకోవడం సంతృప్తినిచ్చింది. పేదలకు ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో పింఛన్లు పెంచి అందిస్తున్నాం. 64.38 లక్షల మందికి పింఛను అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగులు సమర్థవంతంగా నిర్వహించారు. ఒక్కరోజులో రికార్డు స్థాయిలో పింఛన్లు అందించిన సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. అధికారం చేపట్టిన 110 రోజుల్లో పింఛన్ల కోసం కూటమి ప్రభుత్వం రూ.12508 కోట్లు ఖర్చు చేసింది అని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాను.

### రజనీకి పరామర్శ

తమిళ సూపర్ స్టార్, ప్రముఖ నటులు రజనీకాంత్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. అనారోగ్యంతో చెన్నై ఆసుపత్రిలో చేరిన రజనీకాంత్‌తో ఫోన్లో మాట్లాడి ఆరోగ్యపరిస్థితి సీఎం తెలుసుకున్నారు. రజనీకాంత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

చైతన్యరథం



# పేదోడి ఇంట పింఛన్ల పంట





















# పట్టా భూమి రీసర్వేలో గ్రామకంఠంగా నమోదు

- గ్రామస్థుల వద్ద రూ.3 కోట్ల అప్పుచేసి పరారయ్యాడు
- 38వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"లో విన్నపాలు
- ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని మంత్రి భరోసా

అమరావతి(చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా సాగుతున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 38వ రోజు "ప్రజా దర్బార్"కు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. మంగళవారం ఉదయం నుంచే బారులు తీరి ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యల పరిష్కారంపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



**మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు**

గ్రామస్థుల నుంచి రూ.3కోట్ల వరకు అప్పుగా తీసుకుని పరారైన గొరిజాల శ్రీనివాసరావును అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని పెదవడ్లపూడికి చెందిన మాజీ సర్పంచ్ అన్నే చంద్రశేఖర్.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

గ్రామంలో అనేక మంది వద్ద అప్పులు చేసిన శ్రీనివాసరావు.. వాటిని చెల్లించకుండా తప్పించుకునేందుకు పెదవడ్ల పూడిని వదిలి కుటుంబంతో సహా గుంటూరుకు మకాం మార్చారని, ఇప్పుడు బెంగళూరు పరారయ్యా రని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి తగిన విధంగా న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

పక్షవాతంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన అక్కల శివశంకరరావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.





ఇటీవల సంభవించిన వరదలకు తమ ఇళ్లల్లోకి నీరు చేరి సామాగ్రి పూర్తిగా పాడైపోయాయని, నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని మహానాడు ప్రాంత వాసులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందలేదని, విచారించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి నష్టపరిహారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

రోజువారీ కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్న తాను ఇటీవల అనారోగ్యం బారిన పడ్డానని,భర్త కూడా లేని తనకు వితంతు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని ఆత్మకూరు వడ్డెరపాలెంకు చెందిన వేముల సీతమ్మ కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసు కుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

పుట్టుకతో దివ్యాంగురాలినైన తాను ఇంటర్ వరకు చదువుకున్నానని, ఇటీవల తన తల్లిదండ్రుల ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ జీవనం భారంగా మారిందని ఆత్మకూరుకు చెందిన తమ్మిశెట్టి రాధాకీర్తి కన్నీటి పర్యంతమయ్యారు.ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పిస్తే.. కుటుంబానికి అండగా ఉంటానని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

లారీ డ్రైవర్‌గా జీవనం సాగించే తనకు రోడ్డు ప్రమాదం కారణంగా రెండు కాళ్లు కోల్పోయానని, ఎలాంటి బీమా పరిహారం అందలేదని మంగళగిరికి చెందిన సమ్మంగి బాలాజీ కన్నీటిపర్యంతమయ్యారు. ప్రస్తుతం కుటుంబపోషణ భారంగా మారిందని, ఆర్థి సాయం అందించడంతో ఉపాధి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసు కుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు**

ప్రకాశం జిల్లా కంభం మండలం కందులాపురంలో తమ కుటుంబానికి చెందిన 1.09ఎకరాల పట్టా భూమిని గత వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన రీసర్వేలో గ్రామకంఠంగా నమోదు చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని మార్కాపురానికి చెందిన రాచకొండ లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నామని, వెబ్‌ల్యాండ్ నుంచి తొలగించిన తమ భూమిని పునరుద్ధరించి క్రయవిక్రయాలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కునింపూడిలో తన తండ్రికి చెందిన 1.95 ఎకరాలను ఫోర్జరీ డాక్యుమెంట్లతో గల్లా నాగవెంకట సత్యనారాయణ కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని ఏలూరు జిల్లా కోడేలుకు చెందిన ఆదినాగు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

డిప్లమో చదివిన ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పందిళ్లపల్లికి చెందిన టి.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

వివిధ యూనివర్సిటీల్లో కాంట్రాక్టు, తాత్కాలిక, అకడమిక్ కన్సల్టెంట్ విధానాల్లో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లకు మినిమమ్ టైం స్కేల్ వర్తింపజేసి, రెగ్యులరైజ్ చేయాలని రాజమండ్రికి చెందిన అడ్‌హాక్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

నెల్లూరు జిల్లా కోటలోని ఎన్‌బీకేఆర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన ఉపాధ్యాయేతర సిబ్బందికి ట్రిబ్యునల్ తీర్పు అమలుచేయడంతో పాటు సర్వీసులో మరణించిన, రిలీవ్ చేసిన యూనియన్‌లోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా యూనియన్ లోని సభ్యులపై దాడికి పాల్పడిన నేదురుమల్లి రామ్‌కుమార్ నిరంకుశ, అమానుష చర్యలపై విచారించి తగిన న్యాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.







చైతన్యరథం

# సాయం చేసేందుకు స్పందించిన హృదయాలు

- మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేసిన దాతలు

అమరావతి(చైతన్యరథం): విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు ముందుకొస్తున్నారు. ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం కలిసి దాతలు విరాళాలు అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. విరాళాల వివరాలు..

తాడిపత్రికి చెందిన రోటరీ క్లబ్ ప్రతినిధులు రూ.1,10,000

పల్నాడు జిల్లా అర్చకసేవా సంఘం ప్రతినిధి జి.కృష్ణమాచార్యులు రూ.లక్ష

వేములపల్లి శివరామకృష్ణ రూ.50వేలు

గుంటూరుకు చెందిన ఆర్.రవికుమార్ రూ.50 వేలు

కదిరికి చెందిన ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ప్రతినిధి కే.శ్రీనివాసులు రూ.20 వేలు

కన్నెగంటి నవ్యత రూ.8 వేలు








# అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- గ్రీవెన్స్‌ను జీరో స్థాయికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి
- ప్రజలను పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు
- ఈ నెలాఖరుకు ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్ పూర్తిచేయాలి
- చట్టవిరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసిన వాటిపై న్యాయ సలహా కోరతాం
- పొలాలతో పాటు ఇళ్లు, స్థలాలకు కూడా జియో ట్యాగింగ్ తెస్తాం
- త్వరలోనే రెవెన్యూ సదస్సులు..రీ సర్వేలో పొరపాట్లను సరిదిద్దుతాం
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్





మంగళగిరి(చైతన్యరథం): తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఇచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించి గ్రీవెన్స్‌ను జీరో స్థాయికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు.

ప్రజలను పదే పదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దని హితవుపలికారు. మంగళవారం మంగళగిరి సీసీఎల్ఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రీవెన్స్ డే నిర్వహించాల్సిందేనని, అధికారులంతా ఆ రోజు కార్యాలయాల్లో ఉండాల్సిందేనని ఆదేశిం చారు. పంట పొలాలకు మాత్రమే కాక త్వరలో ఇళ్లకు, ఇంటి స్థలాలకు కూడా జియో ట్యాగింగ్‌ను తీసుకువస్తామని చెప్పారు. దీనివల్ల భూముల యాజమాన్య హక్కులకు సంబంధించి వివాదాలు తగ్గుముఖం పట్టే అవకాశముందన్నారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని, ఏకకాలంలో రెవెన్యూ సదస్సులతో పాటు రీ సర్వేలో జరిగిన పొరపాట్లను కూడా సరిచేయాల్సి ఉందన్నారు.

పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు కలెక్టర్లు తగిన గౌరవం ఇవ్వా లని, వారు తెచ్చిన సమస్యలను నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే పరిష్కరించా లని, పొలిటికల్ గవర్నెన్స్ కూడా చాలా ముఖ్యమని సూచించారు. ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్, రిజిస్టర్ అయిన ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్, ప్రజల నుంచి వచ్చిన అర్జీల కు పరిష్కారం, సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్ అంశాలపై సమీక్షించారు.

### ఈ నెలాఖరు నాటికి ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్ పూర్తి

ఈ నెల చివరి నాటికి ఫ్రీ హోల్డ్ భూములపై వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. గత ప్రభుత్వంలో అసైన్డ్ భూములను చట్టవిరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చేసి కొంతమంది అనుచిత లబ్ధిపొందారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ భూములను వెరిఫై చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. మొత్తం 13,59,804 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేయగా ఇప్పటివరకు 4,17,640 ఎకరాలను వెరిఫై చేశారు. ఇందులో నిబంధనలకు విరుద్ధంగా 91,739 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు. అలాగే ఫ్రీ హోల్డ్ చేసిన భూముల్లో ఇప్పటివరకు 25,230 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేయగా అందులో నిబంధనలకు విరుద్ధంగా 4,245 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. అయితే ఈ నెల చివరి నాటికి ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్ మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా చేసిన ఫ్రీహోల్డ్ భూములపై న్యాయ సలహా తీసుకోవాలని నిర్ణయించారు.

### అర్జీల పరిష్కారంలో జాప్యంపై సీఎస్ సీరియస్

అర్జీల పరిష్కారంలో జరుగుతన్న జాప్యంపై రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్.పి. సిసోడియా సీరియస్ అయ్యారు. రెవెన్యూ మంత్రి కార్యాలయం నుంచి 1414 అర్జీలు పరిష్కారం కోసం కలెక్టర్లకు పంపగా కేవలం 16 అర్జీలకు మాత్రమే తిరిగి సమాధానం రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంవో నుంచి, రెవెన్యూ మంత్రి కార్యాలయం నుం చి, తన కార్యాలయం నుంచి గానీ వచ్చిన అర్జీలకు సరైన సమయంలో స్పందించకుంటే ఆయా కలెక్టర్లపై తగు చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ మూడు కార్యాలయాల నుంచి ఏ సమాచారం అడిగినా వెనువెంటనే స్పందించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్.పి.సిసోడియా, సీసీఎల్ఏ జయలక్ష్మి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఐజీ శేషగిరిబాబు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి మహోత్సవాలకు ఎంపీ కేశినేని చిన్నికి ఆహ్వానం

- ఆహ్వాన పత్రిక అందించిన దుర్గగుడి ఈవో, ప్రధాన అర్చకులు

విజయవాడ (చైతన్యరథం): ఇంద్రకీలాద్రి పై కొలువుదీరిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల సన్నిధిలో ఈ నెల 3 నుంచి 12 తేదీ వరకు నిర్వహించే దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు విచ్చేయాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను ఆలయ ఈవో కె.ఎస్.రామారావు, ప్రధాన అర్చకులు ఎల్.దుర్గా ప్రసాద్, రంగవరుల శ్రీనివాస శాస్త్రి ఆహ్వానించారు. మంగళవారం నగరంలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని చిన్నికి ఆహ్వానపత్రిక అందించటంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీకి వేద పండితుడు చిట్టి ఘనాపాఠి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం వారిని ఎంపీ శాలువాతో సత్కరించారు. ఆ తర్వాత ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవ ఏర్పాట్ల గురించి ఎంపీ అడిగి తెలుసుకున్నారు.



# త్వరలో కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ పూర్తి

- హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడి
- slprb.ap.gov.in వెబ్సైట్‌లో పూర్తి వివరాలు
- రకరకాల కారణాలతో నిలిచిన ఎంపిక ప్రక్రియకు కూటమి ప్రభుత్వ చొరవతో మోక్షం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అర్థాంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను సత్వరమే చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని హోం, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. 6,100 పోస్టుల భర్తీకి సంబంధించిన శారీరక సామర్థ్య (పీఎంటీ,పీఈటీ) పరీక్షలను ఐదు నెలల్లోగా పూర్తి చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

2022లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4,59,182 మంది హాజరుకాగా అందులో 95,209 మంది తదుపరి దశకు ఎంపికయ్యారన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సహా పలు కారణాల వల్ల వాయిదా పడడంతో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 3580 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు, 2520 APSP కానిస్టేబుల్ పోస్టుల ప్రక్రియ వాయిదా పడిందన్నారు. ప్రిలిమినరీ రాత పరీక్షకు మొత్తం 3,622 మంది హోం గార్డులు హాజరు కాగా అందులో 382 మంది హోంగార్డులు మాత్రమే అర్హత సాధించారన్నారు. ప్రిలిమినరీ రాత పరీక్షలో అర్హత సాధించని 100 మంది హోం గార్డులు 14 రిట్ పిటిషన్లను హైకోర్టులో వేశారు. హోం గార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించడం ద్వారా హోంగార్డుల కోటాలో ప్రత్యేక మెరిట్ జాబితాను ప్రకటించాలని వారు కోర్టును కోరారు. ఆ వంద మంది హోంగార్డులను తదుపరి దశకు అనుమతించాలని న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని హోం మంత్రి వివరించారు.

గత ప్రభుత్వం అప్పటి నుంచి ఏ నిర్ణయం తీసుకోకుండా రిక్రూట్‌మెంట్ ప్రక్రియను నిలిపివేసిన విషయాన్ని హోం మంత్రి గుర్తుచేశారు. ఈ విషయం ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టికి రావటంతో, దీనిపై న్యాయసలహా తీసుకొని.. దాని మేరకు ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో రెండవ దశ (పీఎంటీ,పీఈటీ) పరీక్షలను వెంటనే కొనసాగించాలని నిర్ణయం తీసుకుందన్నారు. దీనికి సంబంధించి రెండవ దశ అప్లికేషన్ ఫారం నింపడానికి, భర్తీ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (slprb.ap.gov.in) వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని మంత్రి తెలిపారు. రెండవ దశలో ఉత్తీర్ణులైన వారికి మూడవ దశ ప్రధాన రాత పరీక్ష (Final Written Exam) జరుగుతుందని హోం మంత్రి అనిత తెలిపారు.

### కానిస్టేబుల్ అర్హత పరీక్ష పాసైన

# నిరుద్యోగులకు ఇది శుభవార్త

- హోం మంత్రి అనితకు మంత్రి లోకేష్ ధన్యవాదాలు
- ప్రజాదర్బార్‌లో నిరుద్యోగుల వినతులను హోం మంత్రికి పంపించానని వెల్లడి
- వాటిపై సానుకూలంగా స్పందించారని కృతజ్ఞతలు



అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపివేసిన కానిస్టేబుల్ నియామక పరీక్ష ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తున్నామని హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత ప్రకటించటం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష తరువాత రిక్రూట్మెంట్ రెండవ దశలో జరగాల్సిన శారీరక దారుఢ్య పరీక్షలు వేర్వేరు కారణాలతో వాయిదా పడటం వల్ల తాము పడుతున్న ఇబ్బందులను ప్రజాదర్బార్‌కు వచ్చిన నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వీరి వినతిని పరిశీలించాలని హోం మంత్రికి పంపగా, ఆమె సానుకూలంగా స్పందించి రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో తరువాత దశలు ప్రారంభిస్తామని ప్రకటించారన్నారు. ఇది కానిస్టేబుల్ అర్హత పరీక్ష పాసైన నిరుద్యోగులకు చాలా సంతోషకరమైన సమాచారం అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# రేషన్ కార్డులపై కంది పప్పు, పంచదార

- కిలో కందిపప్పు రూ.67, అరకిలో పంచదార రూ.17
- 1.48 కోట్ల మందికి లబ్ధి
- రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డుదారులందరికీ కంది పప్పు, పంచదార పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇందులో భాగంగా కందిపప్పు కిలో, పంచదార అర కిలో అందిస్తామని తెలిపారు. ఈ పంపిణీ ద్వారా 1,48,43,671 మంది రేషన్ కార్డుదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కిలో కందిపప్పు ధర రూ.67, అర కిలో పంచదార ధర రూ.17గా నిర్ణయించారు. మంగళవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల ద్వారా కంది పప్పు, పంచదార అందిస్తున్నట్లు తెలిపారు. నిత్యావసర సరుకులు ప్రజలకు అందుబాటు ధరల్లో ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.

కిలో రూ.163 ధర ఉన్న కందిపప్పును రేషన్ కార్డుదారులకు రూ.67కి అందిస్తున్నాం. రూ.96 సబ్సిడీ ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం పాలన మొదలైనప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రజలకు నిత్యవసర సరుకులు అందుబాటు ధరల్లో ఉంచేలా చూడాలని పౌర సరఫరాల శాఖకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో రెండుమార్లు బియ్యం, కందిపప్పు ధరలు తగ్గించేలా చూశాము. రైతు బజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లో కిలో కంది పప్పు దేశవాళీ రకం రూ.150కి, బియ్యం (స్టీమ్డ్ - బీపీటీ/సోనా మసూరి) రూ.48, బియ్యం (పచ్చి - బీపీటీ/సోనా మసూరి) రూ.47కి విక్రయించేలా చూశాము. ఇప్పుడు రేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార కూడా అందుబాటులోకి తీసుకు వచ్చాము. కూటమి ప్రభుత్వం ఉద్దేశం ఒకటే.. ప్రజలకు, పేదలకు నిత్యవసరాలు అందుబాటు ధరల్లోకి తీసుకురావడమే. అదే విధంగా అనుకోని విపత్తులు సంభవించినప్పుడు సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న ప్రజలకు నిత్యవసరాలు ఇచ్చేలా శాఖను సన్నద్ధం చేసింది మా కూటమి ప్రభుత్వం. ఇటీవల సంభవించిన వరదల సమయంలో బాధితులకు బియ్యం 25 కేజీలు, నూనె 1 లీటరు, పంచదార 1 కేజీ, కందిపప్పు 1 కేజీ, ఉల్లిపాయలు 2 కేజీలు, ఆలుగడ్డ 2 కేజీలు అందించామని మంత్రి నాదెండ్ల తెలిపారు.

### లోక్‌సభ స్పీకర్ స్థానానికే

# వన్నెతెచ్చిన తెలుగు తేజం

**- జీఎంసీ బాలయోగికి మంత్రి లోకేష్ నివాళి**

అమరావతి(చైతన్యరథం): లోక్‌సభ స్పీకర్ స్థానానికే వన్నెతెచ్చిన తెలుగు తేజం దివంగత జీఎంసీ బాలయోగి అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కొనియాడారు. మంగళవారం బాలయోగి వర్ధంతి సందర్భంగా ఆయన సను స్మరించుకుంటూ మంత్రి లోకేష్ నివాళు లర్పించారు. కోనసీమ ప్రగతి ప్రదాత, దళిత బాంధవుడు అంటూ బాలయోగి సేవలను స్మరించుకున్నారు.

# రజనీకాంత్ త్వరగా కోలుకోవాలి

**- మంత్రి నారా లోకేష్**



అమరావతి (చైతన్యరథం): ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సూపర్‌స్టార్ రజనీకాంత్ త్వరగా కోలుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. ఆయనకు అవసరమైన సర్జరీ విజయవంతంగా జరిగిందని తెలియటంతో అప్పటి వరకూ ఉన్న టెన్షన్ తొలగిపోయిందన్నారు. ఆయన పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకుంటున్నానన్నారు.

# పెన్షన్ల పంపిణీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది

- అభివృద్ధితో పాటు సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పెనుకొండలో అభివృద్ధి పనులను ముమ్మరం చేస్తాం
- చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ



పెనుకొండ(చైతన్యరథం): పెన్షన్ల పంపిణీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చేనేత జౌళి, బీసీ సంక్షే మ మంత్రి సవితమ్మ అన్నారు. సత్యసాయి జిల్లా పెను కొండ నియోజకవర్గం పెనుకొండ మున్సిపాలిటీ పరిధి లోని మంగళవారం 12, 13వ వార్డులలో వరుసగా నాలుగో నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, పెన్షన్ ఎంత వస్తోంది, సమస్య లు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 40ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిం దని, ఇచ్చిన మాట తప్పి జగన్ మడమ తిప్పారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ఇచ్చిన మాట ప్రకా రం పింఛన్లను పెంచి మాట నిలబెట్టుకున్నారని ప్రశం సించారు. రాష్ట్రాన్ని ఒక పక్క అభివృద్ధి బాటలో నడిపిస్తూ సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నారని తెలి పారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభు త్వంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.

### అమృత్ స్కీం ద్వారా ఇంటింటికీ కొళాయిలు

పెనుకొండ టౌన్‌లో అమృత్ స్కీం ద్వారా రూ.87 కోట్లతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, పైపులైన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటుచేసి తాగునీటి అందజేస్తామని చెప్పారు. సెంట్రల్ లైటింగ్‌కు రూ.10 లక్షలతో ప్రతిపాదనలు కూడా పంపామని తెలిపారు. డివైడర్లకు మధ్యలో ప్లాంటేషన్ కోసం లక్ష రూపాయలు, డ్రైనేజ్ అండ్ డీ సెల్టింగ్‌కు రూ.11 లక్షలు కేటాయించామని వివరించారు. అదేవిధంగా రైల్వేస్టేషన్ రోడ్డు, కోనాపురం రోడ్డుకు ప్రతిపాదనలు పంపామని, రూ.6 కోట్లతో మూడు అంతస్తులతో టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణం కోసం టీటీడీ వారు ఆమోదించినట్లు తెలిపారు. పెనుకొండలో పేద విద్యార్థుల కోసం ఒక ఎంజేపీ స్కూల్ కూడా తెచ్చామని, ఇస్కాన్ సహకారంతో కొండమీద లక్ష్మీనరసింహస్వామి ఆలయం నిర్మిస్తా మని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బందరులో నేడు స్వచ్ఛతా హీ సేవ

## హాజరవుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు | ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు, అధికార్లు

మచిలీపట్నం (చైతన్యరథం): స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం మచిలీపట్నం రానున్నారు. ఈ సందర్భంగా నగరంలో సీఎం పలు ప్రాంతాలు పరిశీలిస్తారు. ముందుగా హెలికాప్టర్‌లో ఉండవల్లి నివాసం నుంచి నేరుగా నేషనల్ లా కాలేజీలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు సీఎం చంద్రబాబు చేరుకుంటారు. అక్కడే కళాశాల బయట భారీగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన స్వచ్ఛత కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అక్కడినుంచి డంపింగ్ యార్డును పరిశీలించిన తర్వాత టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంత్రులు, అధికార్లు సంయుక్తంగా మంగళవారం తగు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలకాలని కూటమి పార్టీల శ్రేణులకు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నంలో సీఎం చంద్రబాబు పలు కార్యక్రామాల్లో పాల్గొంటారు. ఆ కార్యక్రమాలన్నీ విజయవంతమయ్యేలా కూటమి శ్రేణులు సమాయత్తం కావాలని కొల్లు పిలుపునిచ్చారు. మచిలీపట్నం మున్సిపాలిటీ ఎంతో పురాతనమైనదని, భారతదేశంలో బ్రిటిష్‌కాలంలో రెండో మున్సిపాలిటీగా 1864లో ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాలక్రమంలో మచిలీపట్నం నిర్లక్ష్యానికి గురైందని, రైల్వే, పోర్టు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మచిలీపట్టణం అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. నగరంలో డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపర్చడం, పారిశుద్ధ్య నిర్వ హణ, బీపీసీఎల్ రిఫైనరీ ప్రాజెక్ట్ ఏర్పాటు, పోర్టు నిర్మాణం వేగవంతం చేసి మహానగరంగా తీర్చిదిద్దడా నికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. బందరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు. అనంతరం టిఫిన్ సెంటర్ వ్యాపారి ఉడుము లక్ష్మీకాంతమ్మ వద్ద అల్పాహారం తీసుకుని ఆమె బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, 28వ డివిజన్ ఇంచార్జ్ ఆరిఫ్, స్థానిక



నాయకులు ఖదీర్, ఇలియాజ్, మాదివాడ రాము, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్ర వెంట కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్ గంగాధర్‌రావులతో కలిసి మంగళవారం వేకువ జామునే పలు ప్రాంతాలను పరిశీలించారు. తొలుత నేషనల్ డిగ్రీ కళాశాలలో హెలిపాడ్ ఏర్పాట్లు, కళాశాల బయట రహదారి వెంబడి చెత్తాచెదారాల తరలించారు. మూడు స్తంభాల సెంటర్, కోనేరు సెంటర్ మీదుగా లేడీస్ క్లబ్, టీటీడీ కళ్యాణ మండపం, రైతు బజారు, సుందరయ్య నగర్, ముస్తాఖాన్‌పేట తదితర ప్రాంతాలు పరిశీలించిన మంత్రి.. సీఎం పర్యటనపై జిల్లా కలెక్టర్ ఎస్పీతో చర్చించారు. కళాశాలలో గడ్డి మొక్కలు తొలగించాలని, హెలిప్యాడ్, కళాశాల ఆవరణ అంతా ఎత్తుపల్లాలు లేకుండా చదును చేయాలని, కళాశాల బయట రహదారి మార్గంలో గుంతలు లేకుండా సరిచేయాలని, జిల్లా కలెక్టర్ సంబంధిత మునిసిపల్ అధికారులకు సూచించారు.

### అక్రమ నిర్మాణాలు ఉపేక్షించేది లేదు: మంత్రి నారాయణ

మచిలీపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనా ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక మంత్రి పి.నారాయణ సైతం పరిశీలించారు. మంగళవారం మధ్యాహ్నం మచిలీపట్నం చేరుకున్న మంత్రి ముందుగా ఆర్ అండ్ బి అతిథిగృహంలో పురపాలక శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సీఎంకు వివరించాల్సిన అంశాలపై చర్చించారు. అక్కడినుంచి నేషనల్ లా కాలేజీలో సీఎం హెలికాప్టర్ కోసం ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్‌ను పరిశీలించారు. అక్కడినుంచి కళాశాల బయట సీఎం పాల్గొనే కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలన తర్వాత డంపింగ్ యార్డును మంత్రి పరిశీలించారు. అనంతరం టీటీడీ కళ్యాణ మండపంలో సీఎం పాల్గొనే కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించారు. ఇక్కడ సీఎం చంద్రబాబు సఫాయి కర్మచారి పారిశుధ్య కార్మికులతో ముఖాముఖి, తర్వాత వారికి దుస్తులు, పారిశుద్యం కోసం వినియోగించే రక్షణ పరికరాలు అందజేస్తారు. ఆయా ప్రాంతాల పరిశీలన తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి మంత్రి నారాయణ పలు సూచనలు చేశారు. సమావేశంలో పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ హరి నారాయణన్, మెప్మా ఎండీ తేజ్ భరత్, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత.. జిల్లా కలెక్టర్, ఎస్పీలు హాజరయ్యారు.

### వచ్చే 6నెలల్లో అమృత్ పనులు పూర్తి

మచిలీపట్నం కార్పొరేషన్‌లో గత టీడీపీ ప్రభుత్వంలో అమృత్ -1 స్కీం ద్వారా 36 కోట్లతో ఇంటింటికీ రక్షిత నీరు అందించేలా కుళాయి కనెక్షన్లు ఇచ్చామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమృత్ 2.0లో 71 కోట్లతో పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అమృత్ పథకానికి గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో పనులు సాగలేదన్నారు. 2020లో రూ.2290 కోట్ల నిధులను కేంద్రం కేటాయించినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 శాతం నిధులు ఇవ్వకపోవడంతో కేంద్రం నిధులు మంజూరు విడుదల చేయలేదన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్రంతో మాట్లాడి నిధులు విడుదల చేయించామని, పనులు వేగంగా జరుగుతున్నాయని నారాయణ పేర్కొన్నారు. వచ్చే6 నెలల్లో అన్ని పెండింగ్ పనులు పూర్తి చేస్తామని, వచ్చే రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ రక్షిత నీరు అందించేలా కుళాయి కనెక్షన్లు ఇస్తామన్నారు.

### అక్రమ కట్టడాలపై పార్టీలకు అతీతంగా..

రాష్ట్రంలో వరద నీటి కాలువల ఆక్రమణల ద్వారా ప్రజలకు అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు మంత్రి నారాయణ. బుడమేరు ఆక్రమణలతోనే విజయవాడకి భారీ వరదలు వచ్చాయి. అందుకే ఆపరేషన్ బుడమేరు చేపట్టాం. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆపరేషన్ బుడమేరు తరహాలో అక్రమ కట్టడాలపై ముందుకెళ్తామని ప్రకటించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని సూచించారు. అక్రమ కట్టడాల విషయంలో ఏ పార్టీ వారైనా, ఎంతటి గొప్పవారైనా ఉపేక్షించేది లేదన్నారు. అక్రమ నిర్మాణాల్లో నివాసముండే పేదలకు ప్రత్యామ్నాయం చూపించిన తర్వాత వాటిని కూల్చివేస్తామన్నారు. ఏ పేదవారిని ఇబ్బంది పెట్టేది లేదన్న మంత్రి, అలాంటి వారికి టిడ్కో ఇళ్ల వంటి ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. ప్రతిపక్ష హోదా లేని వైసీపీకి విమర్శలకు అవకాశమివ్వకుండా అక్రమ కట్టడాల విషయంలో ముందుకెళ్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

---

# పథకాలిక పరుగులే!

- యుద్ధప్రాతిపదికన కేంద్ర ప్రాయోజిత పథకాలు
- రాష్ట్రానికి మరిన్ని పథకాలు, నిధులు రాబట్టడమే లక్ష్యం
- సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌లను వేగవంతం చేయండి
- యూసీలు సమర్పిస్తేనే.. కేంద్రం నిధులిచ్చేది
- అడ్డంకులను తొలగించి త్వరగా పనుల పూర్తి
- జీడీపీకి కీలకమైన ఆక్వా పైనా ప్రత్యేక దృష్టి
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎస్ నీరబ్ దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో అమలవుతోన్న పలు కేంద్ర ప్రాయోజిత పథకాలను యుద్ధప్రాతిపదికన ముందుకు తీసుకెళ్లడం ద్వారా కేంద్రం నుంచి మరిన్ని పథకాలు, నిధులు రాబట్టేందుకు అధికారులు కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సెంట్రల్ సెక్టార్ స్కీమ్స్‌పై వైద్య ఆరోగ్య, వ్యవసాయ, సహకార, ఉద్యానవన, మత్స్య, మున్సిపల్ పరిపాలన, గృహనిర్మాణ, ఆర్థిక శాఖల అధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సీఎస్ మాట్లాడుతూ పలు సెంట్రల్ సెక్టార్ స్కీములను నిర్దేశిత గడువులో పూర్తిచేయడం ద్వారా రాష్ట్రానికి మరిన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలు, నిధులు రాబట్టేందుకు కృషి చేయాలన్నారు. పథకాల అమలులో ఎదురవుతున్న చిన్నచిన్న ఇబ్బందులను అధిగమించాలన్నారు. పూర్తయిన పనులకు సకాలంలో యుటిలైజేషన్ సర్టిఫికెట్లను కేంద్రానికి సమర్పిస్తే తదుపరి వాయిదా నిధులు మంజూరయ్యే వీలుంటుందని, ఆ దిశగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టి రాష్ట్రంలో అమలుకాని ఇతర ప్రాయోజిత ప్రథకాలేమైనా ఉంటే వాటినీ రాష్ట్రంలో అమలుకు తగు పరిశీలన జరగాలని ఢిల్లీ ఏపీ భవన్ రెసిడెంట్ కమీషనర్ లవ్ అగర్వాల్‌కు, మరియు సంబంధిత శాఖల కార్యదర్శులకు సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సూచించారు.

రాష్ట్ర జీడీపీలో మూడోవంతు ఆక్వారంగం నుండే వస్తోందని, ఆక్వా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చేపల, రొయ్యల చెరువుల వివరాలన్నిటినీ నూరుశాతం కంప్యూటరీకరించి.. ఆయా ఉత్పత్తులకు తగిన పరీక్షల కొరకు ల్యాబ్‌లను ఏర్పాటు చేసి రాష్ట్రం నుండి నాణ్యమైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగాక నాబార్డు, ఎంపెడాల ద్వారా తగిన నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర తదితర వెనుకబడిన జిల్లాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు చేయించుకునే అవకాశం ఉందని, ఆ దిశగా తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎస్ నీరబ్ సూచించారు. ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్‌అగర్వాల్ వర్చువల్‌గా పాల్గొని మాట్లాడుతూ.. సిఎస్ఎస్ పథకాలకు సంబంధించి నిర్వహించిన పనులకు సకాలంలో యూసీలు సమర్పించ గలిగితే కేంద్రం నుండి తదుపరి నిధులు మంజూరు చేయించుకునేందుకు తగు అవకాశం ఉంటుందన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పడకల పెంపు, క్రిటికల్ కేర్ బ్లాకులువంటి వైద్య పరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు ఐదేళ్ల కాలానికి రూ.367 కోట్ల మంజూరు చేస్తే.. వాటి కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద గర్భిణీ స్త్రీలకు రూ.5వేలను చెల్లించే పథకం అమలు జరుగుతోందని.. వాటికి సకాలంలో నిధులు విడుదలైతే ఎక్కుమందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన టిడ్కో గృహాల ప్రాజెక్టును 21వేల 377 కోట్ల రూ.లతో చేపట్టగా దానిలో కేంద్రం వాటా రూ.3వేల 924 కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.8595 కోట్లు, లబ్దిదారుల వాటాగా రూ.8856 కోట్లుగా ఉందని.. ఇప్పటి వరకూ రూ.16వేల 900 కోట్ల పనులను పూర్తి చేశామని, మిగతా పనులు పూర్తి చేసేందుకు మరో 7వేల రూ.కోట్ల అవసరమని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్.. సీఎస్ దృష్టికి తెచ్చారు. బలహీన వర్గాల గృహనిర్మాణానికి సంబంధించి పిఎంఎవై అర్బన్ కింద రూ.31వేల 146 కోట్లతో వివిధ గృహ నిర్మాణాలు చేపట్టగా ఇప్పటి వరకూ రూ.17వేల 359 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఆ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివాన్ మైదీన్



వివరించారు. వ్యవసాయ శాఖలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద రూ.737 కోట్లతో 8 పథకాలు అమలవుతుండగా దానిలో రూ.442 కోట్లు కేంద్రం వాటా కాగా రూ.295 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా పనులు జరుగుతున్నట్లు అశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ వివరించారు. అదే విధంగా కృషోతన్నతి యోజన కింద 7 ఉప పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ మరియు సహకార శాఖలకు సంబంధించి వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కంప్యూటరీకరణ ప్రక్రియను కేంద్రం అత్యంత ప్రాధాన్యతాంశంగా చేపట్టిందని, రాష్ట్రంలో ఆ ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని శాఖ కమిషనర్ బాబు వర్చువల్‌గా వివరించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి జానకి, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, ఆరోగ్యశ్రీ సిఇఓ లక్ష్మీషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డూ కల్తీ వెనుక ఎంతటి వారున్నా వదిలేది లేదు

- కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించినా ఓకే..
- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తాం
- దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు
- మంత్రి డోలా స్పష్టీకరణ
- లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



ఒంగోలు(చైతన్యరథం): కోట్లాదిమంది భక్తులు అమృతంలా భావించే తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలంలోని సురారెడ్డిపాలెం, వల్లూరు గ్రామాల్లో మంగళవారం ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ...శ్రీవారి లడ్డూ తయారీలో వాడిన నెయ్యిలో కల్తీ జరిగిందన్న మాట వాస్తవం. నెయ్యి కల్తీ ఘటనపై విచారణకు సిట్ ఏర్పాటు చేశాం. దీని వెనుక ఎవరున్నా వదిలే ప్రసక్తే లేదు. నెయ్యి కల్తీపై కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించినా తమకు అభ్యంతరం లేదని మంత్రి డోలా స్పష్టం చేశారు.

### అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా..

పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఇంతకుముందు 3వేల రూపాయలు ఉన్న పెన్షన్‌ని 4వేల రూపాయలకు పెంచి, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7వేల రూపాయలు పెన్షన్ జులై నెలలో లబ్ధిదారులకు అందజేశామన్నారు. 1వ తేదీన ప్రభుత్వ సెలవు వస్తే ముందు రోజునే పెన్షన్లు పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గతంలో రూ.200 రూపాయలు ఉన్న పెన్షన్‌ను వెయ్యి రూపాయలకు పెంచామని, అనంతరం 2 వేల రూపాయలు చేశామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ ను రూ.2 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలు చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుందని, తమ ప్రభుత్వం 3 వేల రూపాయల పెన్షన్‌ను ఒకే విడతలో 4వేల రూపాయలకు పెంచిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు విభిన్న ప్రతిభావంతుల పెన్షన్‌ను రూ.3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5వేల నుండి 10వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15వేల రూపాయలకు పెన్షన్ పెంచామన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే అత్యధిక మొత్తంలో సామాజిక పెన్షన్ ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ నెల అర్హత వున్న లబ్ధిదారులకు కొత్త పెన్షన్ల మంజూరుకు చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్లకు సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి చెప్పారు.

### హామీలన్నీ నెరవేరుస్తాం

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల మందికి వసతి భవనాల్లో వసతి కల్పించి, ఉచిత శిక్షణా కార్యక్రమాలను చేపట్టబోతున్నట్లు మంత్రి వివరించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు దీపావళి పండుగ నుంచి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే ఇచ్చిన హామీలను ఈ ఆర్థిక సంవత్సరంలో నెరవేర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 88 వేల 144 మందికి 122 కోట్ల 64 లక్షల రూపాయలు పింఛన్ కింద ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

---

అమెరికాలో సభాధ్యక్షుడు అయ్యనపాత్రుడికి

# జీవిత సాఫల్య పురస్కారం

## గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం స్వర్ణోత్సవ వేడుకలు



అమెరికా(చైతన్యరథం): రెండు రోజుల పాటు విజయవంతంగా, అత్యంత ఘనంగా నిర్వహించిన గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంగం స్వర్ణోత్సవ వేడుకలు చరిత్రలో నిలిచిపోతాయని అధ్యక్షులు కృష్ణ లాం తెలిపారు. ఈ ఉత్సవంలో అతిరథ, మహారథులైన పలురంగాల ప్రముఖులు పాల్గొన్నారు,ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన పాత్రుడుకి... జీవన సాఫల్య పురస్కారాన్ని అధ్యక్షుడు కృష్ణ లాం, మాజీ తానా అధ్యక్షుడు, తెలుగుదేశం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సతీష్ వేమన అందించారు. సన్మాన గ్రహీత అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... వేలాది తెలుగు వారి సమక్షంలో స్వర్ణోత్సవ వేడుకల శుభవేళ పురస్కారానికి ధన్యవాదములు తెలుపుతూ, మనమంతా రాష్ట్ర ప్రగతికి, మాతృభూమి, మాతృబాష పరిరక్షణకై కలిసి ముందుకెళదామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి చిన్న, మధ్యతరగతి పరిశ్రమలశాఖ, విభాగం మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ శాసనసభ్యుడు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర హాజరయ్యారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎన్ఆర్ఐలు ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రగతికి కట్టుబడి వున్నారని, రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు పెట్టటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను మరోసారి ప్రపంచపటంలో నిలిపేందుకు, యువత ఉజ్వల భవితకు సమిష్టి కార్యాచరణతో ముందుకు సాగుదామని తెలిపారు. సీనియర్ శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ... తెలుగువారి సత్తా చాటిన అన్న ఎన్టీఆర్ స్ఫూర్తికి మనమంతా వారసుల మని. మరో యాభైఏళ్లు ఈ సంస్థ ప్రస్థానం సాగాలని, రాష్ట్ర ప్రగతికి ప్రవాసులు, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తానా మాజీ అధ్యక్షులు జయరాం కోమటి, సతీష్ వేమన, గంగాధర్ నాదెళ్ల ప్రసంగిస్తూ మాతృభూమి, మాతృబాష కాపాడుకోవటం మన భాధ్యత అని అన్నారు. సుమారు 4000 మంది హాజరైన ఈ రెండు రోజుల మహోత్సవ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోనుంది.. రెండు నెలలుగా పలు విభాగాలలో, కళ, సాహిత్య, నృత్య, క్రీడా రంగాలలో నిర్వహించిన పోటీలు, యువతకు ప్రోత్సాహం.. విజేతలకు బహుమతులు.. రంగస్థల సామ్రాట్ గుమ్మడి గోపాలకృష్ణ చిన్నారుల పద్య నాటకం, జొన్నవిత్తుల గారి సాహిత్యం, సాయి కాంత గారి ఆరంభ గీతం, రెండు రోజుల పాటు 50 రకాల తెలుగింటి వంటకాలతో అందించిన విందు, స్వర బ్రహ్మ మణిశర్మ సంగీత విభావరి..ఇలా ఎన్నో విశేషాలతో వేలాది మందిని రెండు రోజులూ కట్టి పడేసింది.. పాల్గొన్న సభ్యులకూ, దాతలకు, విజేతలకు, అతిధులకు, పనిచేసిన వారందరికీ అధ్యక్షులు కృష్ణ లాం హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.



---

మంగళగిరిలో

# స్కిల్ సెన్సస్ ఆరంభం



- పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన మంత్రి లోకేష్ నియోజకవర్గం
- ఇంటింటికీ తిరిగి నైపుణ్య గణన చేస్తున్న యంత్రాంగం
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఉపయోగపడనున్న స్కిల్‌సెన్సస్

మంగళగిరి (చైతన్యరథం): దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ పైలట్ ప్రాజెక్టుకు ఎంపికైన మంగళగిరి నియోజకవర్గం నుంచి నైపుణ్య గణన ఆరంభమైంది. పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు తుళ్లూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్టారు. మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914గృహాలు, తుళ్లూరు మండలంలో 25,507 గృహాలు కలిపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి 675మంది ఎన్యుమరేటర్లు వివరాలు సేకరించనున్నారు. గ్రామసచివాలయాలు, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ హెడ్ క్వార్టర్ నుంచి పర్యవేక్షిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది తరువాత రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి, ఇంకా అవసరమైన నైపుణ్యాలను అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం స్కిల్ సెన్సస్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఈ దిశగా ఒక్కో అడుగు ముందుకు వేస్తోంది.

పరిశ్రమలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల అనుసంధాన ప్రక్రియ, ఐటీఐ కాలేజీల్లో ఉద్యోగాల కల్పన లక్ష్యంగా శిక్షణ,నియోజకవర్గాల వారీగా ప్రతి నెలా జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించనున్నారు. ఎంత మంది నిరుద్యోగులున్నారు, వారినైపుణ్యాలు ఏంటి, వారు ఏ వయస్సు వారు, ఏ ప్రాంతంలో ఉద్యోగం-ఉపాధి కోరుకుంటున్నారో అనే అంశాలు స్కిల్ సెన్సస్ ద్వారా సేకరించి... వీరందరికీ మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే బృహత్తర కార్యక్రమం తొలి అడుగు కోసం ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్ తన మంగళగిరి నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు. స్కిల్ సెన్సస్ ఆరంభం కావడంతో నిరుద్యోగుల్లో ఉపాధి ఆశలు చిగురిస్తున్నాయి.

# వైసీపీ దుకాణం బంద్!



రాజకీయాల్లో హత్యలు ఉండవు.. అన్నీ ఆత్మహత్యలే. అడుగడుగునా జగన్ రెడ్డి చేష్టలు ఆత్మహత్యా సదృశ్యంగా మారాయి. వైసీపీ పాలనలో చోటుచేసుకున్న అనేక కుంభకోణాలు, అక్రమాలు బయటపడుతుంటే ఆయన ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో రాష్ట్రంలో ఉండలేక వారోనికోసారి కుటుంబసమేతంగా బెంగుళూరు వెళు న్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయకుండా, అసెంబ్లీకి వెళ్లకుండా పార్టీని ఎలా నిలబెడతారు? ఇప్పటికే పార్టీ ఉనికి ప్రమాదంలో పడింది. పాము తన పిల్లలను తానే మింగినట్లు జగన్ రెడ్డి తన పార్టీని తానే చేజేతులా సమాధి చేసుకుంటున్నారు. సొంత పార్టీ నేతలే తమ అసంతృప్తిని వివిధ రూపాల్లో వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు వైసీపీని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్నారని, జగన్ జైలుకు వెళ్లడం ఖాయమంటూ వార్తలు వస్తున్నాయి.

జగన్ రెడ్డిపై అక్రమాస్తులకు సంబంధించి 11 సీబీఐ కేసులు, 6 ఈడీ కేసులు ఉన్నాయి. ముఖ్యమంత్రి హోదాను అడ్డుపెట్టుకుని సీబీఐ కోర్టుకు వెళ్లకుండా ఇంతకాలం తప్పించుకు తిరిగారు. ఇప్పుడు కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేదు. బెయిల్ రద్దు అయితే జైలుకు వెళ్లడం ఖాయం. లేదా ప్రతి శుక్ర వారం కోర్టుకన్నా హాజరుకావాలి. బీహార్, జార?ండ్, ఢిల్లీ, హర్యానా, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రులతో పోలిస్తే జగన్ రెడ్డిపై ఉన్న కేసులు చాలా తీవ్రమైనవి. ఇప్పటికే పదకొండేళ్ల నుంచి బెయిల్‌పై ఉన్నారు. దీనికి తోడు వివేకానందరెడ్డి హత్య కేసు వెంటాడుతోంది. 16 నెలలు జైలులో ఉన్నప్పుడు చెల్లి షర్మిల,తల్లి విజయమ్మ పార్టీని నడిపించారు. ఇప్పుడువారు కూడా దూరమ య్యారు. ఇక మిగిలింది జైళ్లు, బెయిళ్లు మాత్రమే కనిపిస్తున్నాయి.

కమీషన్ల కోసమో.. లేదా కావాల్సిన వారికి టెండర్లు కట్టబెట్టడంతో తిరుమల లడ్డూ వ్యవహారం జగన్ రెడ్డికి ఉరితాడైంది. దీనికితోడు మతిభ్రమించినట్లు ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా కలకలం సృష్టిస్తున్నాయి. ఇదేమి హిందుత్వం, ఇదేమి దేశం అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం రేకెత్తిందాయి. దేశవ్యాప్తంగా ఉన్న హిందూత్వవాదులు ఛీ కొడుతున్నారు. సున్నితమైన మతసాంప్రదాయాలపై పరిపక్వత లేని మాటలు సొంత పార్టీ వాళ్లను సైతం ఆశ్చర్యానికి గురిచేశాయి. డిక్లరేషన్ ఇచ్చే అంశంపై రాద్ధాంతం చేసి దర్శనానికి వెళ్లకుండా ఆంక్షల పేరుతో అడ్డుకున్నారని ఎదురుదాడి చేసే ప్రయత్నం చేశారు. జగన్ రెడ్డికి అసలు దేవుడిపట్ల నమ్మకం లేదు. ఆయనకు తెలిసిందల్లా రాజకీయం చేయడమే. ప్రక్షాళన పూజలు చేయాలని జగన్ రెడ్డి పిలుపునిస్తే అసలు స్పందనే కరువైంది. ఆ పూజల్లో జగన్, భూమన, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఎక్కడా పాల్గొన్న దాఖలాలు లేవు.

దేశవ్యాప్తంగా సంచలనం సంచలనం రేకెత్తించిన ముంబై సినీ నటి కాదంబరి జత్వానీ వ్యవహారంలోనూ జగన్ రెడ్డి దోషిగా ప్రజలముందు నిలబడ్డారు. తనను అక్రమంగా అరెస్ట్ చేశారని, రిమాండ్ పంపడంతోపాటు తన కుటుంబంతో సహా కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారంటూ నటి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదుతో అప్రతిష్టపాలయ్యారు. జగన్ సర్కార్‌లో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన పి.సీతారామాంజనేయులు, పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా, డీసీపీ విశాల్ గున్నిలు సస్పెండ్ కావాల్సి వచ్చింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన విజయారాణి సంచలన ఆరోపణలు చేశారు. తన కుమారుడి పేరుతో ఉన్న ఆస్తిని కాజేసేందుకు కొందరు హత్యచేశారు. దానిని అప్పటి కమిషనర్ కాంతిరాణ టాటా, డీసీపీ విశాల్ గున్నీ గుండెపోటుగా చిత్రీకరించారనే ఫిర్యాదుతో మరో వివాదంలో చిక్కుకున్నారు. జగన్ రెడ్డి పాలనలో సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణంరాజుపైనే సీఐడీ కస్టడియల్ టార్చర్ కు పాల్పడింది. సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో సీఐడీ చీఫ్ గా ఉన్న పీవీ సునీల్ కుమార్ మరికొందరు సిబ్బందితో కలిసి రఘురామపై కస్టడీలో భౌతికంగా దాడి చేశారు. ఈ వ్యవహారం కూడా జగన్‌రెడ్డి మెడకు చుట్టుకోనుంది.

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ పెద్దలు పెద్దఎత్తున ఇసుక, ఖనిజ, గనుల దోపిడీకి పాల్పడ్డారు. ఇందుకు సంబంధించి గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిని ఏసీబీ హైదరాబాద్‌లో అరెస్టు చేసింది. ఈ వ్యవహారంలో కూడా జగన్ రెడ్డి తప్పించుకోలేరు. గనుల శాఖకు సంబంధించిన టెండర్లు, ఒప్పందాలు, ఇసుక తవ్వకాల్లో అక్రమాలు, అవినీతి జరిగింది. జేపీ సంస్థ, జీసీకేసీ, ప్రతిమ సంస్థలకు వెంకటరెడ్డి అనుచిత లబ్ధి కలిగించారు. గత ఐదేళ్లుగా గనుల శాఖలో వెంకటరెడ్డి మాటే శాసనంగా సాగింది. గనుల శాఖలో టెండర్లు, అగ్రిమెంట్స్, ఏపీఎంఎంసీ రూల్స్ పాటించకుండా చర్యలు, ఇసుక తవ్వకాల్లో అవినీతి, అవకతవకలకు పాల్పడ్డారు. ఐదేళ్లలో ఇసుక విధానంతో రూ.2,566 కోట్లు దోచారు. బకాయిలు చెల్లించకుండానే కాంట్రాక్ట్ సంస్థల డిపాజిట్‌లను వెనక్కి ఇచ్చేశారు. గతంలో జగన్ రెడ్డికి ఆయాచితంగా లబ్ధి చేకూర్చిన అనేక మంది ఉన్నతాధికారులు జైలు జీవితం అనుభించారు. ఇవికాక మరిన్ని కుంభకోణాలు వెలుగులోకి రాబోతున్నాయి.

జగన్‌రెడ్డి పాలనలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి సంచలనం సృష్టించింది. వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎంపీ నందిగం సురేష్, తలశిల రఘురాం, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఆ పార్టీ సమన్వయకర్త దేవినేని అవినాష్ తదితరులు నిందితులుగా ఉన్నారు. వీరి వెనుక వైకాపా ప్రభుత్వ పెద్దలు ప్రధాన సూత్రధారులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మాజీ ఎంపీ నందిగం సురేష్ అరెస్ట్ అయ్యారు. ఈ దాడి వ్యవహారంలో జగన్ రెడ్డి పాత్ర కూడా ఉంది. వైసీపీ ముఖ్యనేతలు ఇసుక పడవలతో ప్రకాశం బ్యారేజీని కూల్చేందుకు కుట్ర చేశారు.

ఐదేళ్ల పాటు ప్రజాస్వామ్యం జగన్ విష కౌగిలిలో బందీ అయింది. పౌరుల ప్రాథమిక హక్కులన్నీ హరించి వేశారు. రాష్ట్రానికి జగన్ పాలన ఓ పీడకలలా మిగిలిపోయింది. అది పాలన కాదు పీడన అనే భావనతో ఆ స్మృతులను ఇప్పటికీ ప్రజలు ఏదో సందర్భంలో గుర్తుచేసుకుంటున్నారు. ఆయన పాలనలో ఇబ్బంది పడని వర్గమంటూ ఏదీ మిగలలేదు. ప్రజలను ఉద్ధరించడానికి పాదయాత్రలు, ఓదార్పుయాత్రల పేరుతో నెలల తరబడి ప్రజల్లో తిరిగారు. ఆయన చెప్పే మాటలు, ఇచ్చే సందేశాలు విని నిజమేననుకున్నారు. మోసపోయామని ప్రజలు తెలుసుకునేప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

అత్యంత ప్రజామోదంతో 151 సీట్లు గెలుచుకుని అధికారంలోకి వచ్చిన జగన్ పై ఎందుకింత వ్యతిరేకత వచ్చింది? దీనిపై ఆత్మపరిశీలన చేసుకుని తిరిగి పార్టీ శ్రేణులను సన్నద్ధత చేయాలి. కానీ అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సింది పోయి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోరాటాలు చేస్తున్నారు. తనకు సెక్యూరిటీ పెంచాలని, తమ నాయకులకు రక్షణ కల్పించాలని ఢిల్లీలో ఆందోళన చేశారు. తనకు ప్రతిపక్ష హోదా కావాలని, పాస్ పోర్ట్ కావాలని, విదేశీ పర్యటనకు అనుమతించాలనే అంశాలపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తూ, ఉద్యమాలు చేపట్టారు. వరద వీడే వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. కానీ జగన్ రెడ్డి మాత్రం మొక్కుబడిగా వచ్చి వారికి ఏమాత్రం సాయం అందించకుండా విమర్శలకే పరిమితమయ్యారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా జగన్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క ప్రజాఉద్యమం కూడా చేపట్టలేదు.

ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం ఉండాలి. పాలకపక్షం చేస్తున్న తప్పిదాలపై, ప్రజాసమస్యలపై ఎక్కడికక్కడ నిలదీయాలి. సరైన ప్రతిపక్షం లేకపోతే అధికార పార్టీ తన ఇష్టారాజ్యంగా వ్యవహరించే అవకాశం కలుగుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. మరోవైపు వైసీపీ నుంచి కూటమిలో చేరుతున్న ఆయారాంల వల్ల మిత్రభేదం తలెత్తే ప్రమాదం ఉంది. అధికారం ఎక్కడుంటే అక్కడ వాలిపోయే నాయకులు క్యూ కడుతున్నారు. వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. చేరేవారికి ఎటూ నైతిక విలువలు ఉండవు. అవకాశవాదమే అజెండాగా మార్చుకుని రాజకీయాలను కలుషితం చేస్తున్నారు. కనీసం చేర్చుకునే వారైనా ఆచితూచి అడుగులు వేస్తే బాగుంటుంది. వైసీపీ దుకాణం బంద్ అయితే ఆ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు? ప్రతిపక్షం లేకపోతే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉండదు. వైసీపీ మునిగిపోతున్న నావ. ఇదంతా జగన్ స్వయంకృతాపరాధమే. తన వెంట్రుక కూడ పీకలేరని సవాల్ చేశారు. ప్రజలు ఆ సవాల్ ను స్వీకరించి వైసీపీని భూస్థాపితం చేశారు.



మన్నవ సుబ్బారావు

---

### కేంద్రం వరద సాయం
## రాష్ట్రానికి రూ.1,036 కోట్లు

అమరావతి(చైతన్యరథం): ఏపీకి కేంద్రం వరద సాయాన్ని ప్రకటించింది. రూ.1,036 కోట్ల ఎన్‌డీఆర్‌ఎఫ్ నిధులు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఆ మేరకు రాష్ట్ర విపత్తు నిధికి ఎన్డీఆర్ఎఫ్ నుంచి నిధులు విడుదల చేసింది. ఏపీతో పాటు వరద ప్రభావిత పలు రాష్ట్రాలకు ఎన్‌డీఆర్‌ఎఫ్ నిధులను కేంద్రం ప్రకటించింది. 14 వరద బాధిత రాష్ట్రాలకు రూ.5,858.60 కోట్ల మేర నిధులు ఇస్తున్నట్లు తెలిపింది. ఇందులో తెలంగాణకు రూ.416.80 కోట్లు విడుదల చేసింది. కేంద్ర హోంశాఖ అత్యధికంగా మహారాష్ట్రకు రూ.1,432 కోట్లు ప్రకటించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందాలు ఇచ్చిన నివేదిక మేరకు తక్షణ సాయంగా ఈ నిధులు విడుదల చేసింది. పూర్తి నివేదిక వచ్చిన తరువాత మరిన్ని నిధులు మంజూరు చేయనున్నట్లు కేంద్ర హోంశాఖ తెలిపింది.

## కాలినడకన తిరుమలకు డిప్యూటీ సీఎం పవన్

- నేడు శ్రీవారి దర్శనం
- ప్రాయశ్చిత్త దీక్ష విరమణ

తిరుమల: ప్రాయశ్చిత్త దీక్షను విరమించేందుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళవారం తిరుమల విచ్చే శారు. సాయంత్రం తిరుపతిలోని అలిపిరి నుంచి మెట్ల మార్గం ద్వారా పవన్ కల్యాణ్ కాలినడకన తిరుమల చేరుకున్నారు. ఆయ నకు టీటీడీ వర్గాలు స్వాగతం పలికాయి. పవన్ కల్యాణ్ వెంట జనసేన నేతలు, అభిమానులు భారీగా తిరుమల తరలి రావడంతో కోలాహలం నెలకొంది. కాగా, పవన్ కల్యాణ్ రాత్రికి తిరుమలలోని గాయత్రీ నిలయం గెస్ట్ హౌస్ లో బస చేసి, బుధవారం ఉదయం శ్రీవారిని దర్శిం చుకుని, ప్రాయశ్చిత్త దీక్షను విరమించ నున్నారు. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడకంపై పవన్ కళ్యాణ్ 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు.



## హోం, రక్షణ శాఖల పార్లమెంటరీ కమిటీల్లో సభ్యుడిగా ఎంపీ కేశినేని

విజయవాడ(చైతన్యరథం): పార్లమెంటరీ స్థాయీ సంఘాలను పునర్ వ్యవస్థీకరిస్తూ 24 కొత్త కమిటీలను ఏర్పాటు చేసినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ పీసీ మోడీ తెలి పారు. వివిధకమిటీల్లో తెలుగు రాష్ట్రాల ఎంపీ లు పలువురు స్థానం దక్కించుకున్నారు. అందులో ముఖ్యంగా విజయవాడ లోక్‌సభ సభ్యుడు కేశినేని శివనాథ్(చిన్ని) హోం శాఖ, రక్షణశాఖ కమిటీల్లో సభ్యుడిగా నియ మితులయ్యారు. ఈ విషయాన్ని గెజిట్ ద్వారా లోక్‌సభ సెక్రటరీ జనరల్ తెలియచేసారు.



# పేదల సంక్షేమానికి కూటమి పెద్ద పీట

● హామీ మేరకు అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4000కు పెంపు
● అర్హులందరికీ పెన్షన్ అందిస్తాం
● పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం(చైతన్యరథం): పేదరికం లేని సమాజం కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ ల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావులతో కలిసి నగరంలోని 28వ డివిజన్లో లబ్ధిదారులకు మంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు. 28వ డివిజన్లోని పచ్చమేడ సెంటర్లో గౌస్ మహమ్మదీన్‌కు వికలాంగ పింఛన్, బీబీ జాన్‌కు వృద్ధాప్య పింఛన్, అదే డివిజన్లోని అమృతపురంలో షాహీనాకు డయాలసిస్ పింఛన్, తాడంకి సంజీవరావుకు వృద్ధాప్య పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులు, డయాలసిస్, దీర్ఘకాలిక రోగులు పింఛన్ల కోసం నిరీక్షించే పరిస్థితులు లేకుండా నెలలో మొదటి తారీకున ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి అందించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తొలుత రూ.30తో పింఛన్ల విధానం ప్రారంభించగా తర్వాత వచ్చిన ప్రభుత్వాలు రూ.200లకే పరిమితం చేశాయన్నారు. అయితే 2014 - 2019 హయాంలోని టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్ మొత్తాన్ని రూ.2 వేలకు పెంచి పేదల జీవితాల్లో సంతోషం నింపారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుతం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా పింఛన్లను మళ్లీ రూ. 3వేల నుంచి రూ. 4 వేలకు పెంచారన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిలు కలిపి మొత్తం రూ.7 వేల పింఛన్ జూలై 1న లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. నెలలో మొదటి తారీఖు సెలవైతే ముందు రోజే పింఛన్లు పంపిణీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 28వ డివిజన్లో పింఛన్లు పంపిణీ చేశామని, వారిలో అమృతపురంలో డయాలసిస్ పేషెంట్ షాహీన కి కొత్తగా పింఛను మంజూరు చేసి అందించగా, పింఛన్ అందుకున్న ఆమె కళ్ళలోని ఆనందం వెలకట్టలేనిదన్నారు. ఉదయాన్నే పింఛన్లు అందించడంలో సచివాలయాల ఉద్యోగులు, కూటమి నాయకులు ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. రాబోయే కాలంలో మేనిఫెస్టోలో తెలిపిన విధంగా సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తామని, దీనిలో భాగంగా ఈ దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు.





## తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తు నిలిపివేత

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తదుపరి నిర్ణయం
- డీజీపీ ద్వారకాతిరుమల రావు వెల్లడి

తిరుమల: శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ ప్రస్తుతానికి నిలిపివేస్తున్నట్లు డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించే నెయ్యిలో కల్తీపై ఇప్పటికే సిట్ బృందం దర్యాప్తును ప్రారంభించింది. గత నెల 28న తిరుమలకు చేరుకున్న సిట్ బృందం సభ్యులు మూడు రోజుల పాటు టీటీడీలోని పలు విభాగాల్లో దర్యాప్తును కొనసాగించారు. అయితే తాజాగా సిట్ విచారణకు బ్రేక్ పడింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదుల సూచనల మేరకు ప్రస్తుతానికి సిట్ విచారణను నిలిపివేసినట్లు డీజీపీ ద్వారకా తిరుమలరావు మంగళవారం ప్రకటించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తదుపరి విచారణపై నిర్ణయం తీసుకుంటామని డీజీపీ వెల్లడించారు. మూడు రోజుల దర్యాప్తుపై సిట్ చీఫ్ త్రిపాఠి నివేదిక ఇచ్చారన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా పోలీస్ శాఖ దర్యాప్తు కొనసాగుతుందని డీజీపీ స్పష్టం చేశారు.

కాగా... గుంటూరు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో విశాఖ రేంజి డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుపతి అడ్మిన్ ఏఎస్పీ వెంకటరావు, డీఎస్పీలు సీతారామారావు, శివనారాయణ స్వామి, అన్నమయ్య జిల్లా ఎస్‌బీ సీఐ సత్యనారాయణ, విజయవాడ సీఐ ఉమా మహేశ్వర్, చిత్తూరు జిల్లా కల్లూరు సీఐ సూర్యనారాయణ సభ్యులుగా 'సిట్' ఏర్పడిన సంగతి తెలిసిందే. మూడు రోజుల పాటు దర్యాప్తు చేసిన సిట్ అధికారులు వేర్వేరుగా విచారణను చేపట్టారు. విచారణలో భాగంగా టీటీడీకి చెందిన పలువురు ఉన్నతాధికారులతో సిట్ బృందం సభ్యులు సమావేశమై పలు వివరాలు తెలుసుకున్నారు. అలాగే టీటీడీ ఈవో శ్యామలారావుతో కూడా సిట్ బృందం భేటీ అయి పలు కీలక అంశాలపై చర్చించారు. నెయ్యి సరఫరాలో ప్రమేయం ఉన్న వారందరినీ విచారించాలని నిర్ణయించారు. నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ డెయిరీ, టీటీడీకి మధ్య జరిగిన ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. దాంతో పాటు నెయ్యిలో కల్తీని నిర్ధారించిన పరీక్షకు సంబంధించిన వివరాలను, అలాగే ఏఆర్ డెయిరీకి సంబంధించిన పూర్తి వివరాలను టీటీడీ నుంచి సేకరించారు.

## గనుల వెంకటరెడ్డికి మూడు రోజుల ఏసీబీ కస్టడీ

- అనుమతించిన న్యాయస్థానం

విజయవాడ: గనులశాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిని మూడు రోజుల పాటు ఏసీబీ అధికారుల కస్టడీకి ఇచ్చేందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఈ మేరకు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ పెద్దలు గత ఐదేళ్లలో సాగించిన ఇసుక, ఖనిజ, గనుల దోపిడీకి వెన్నుదన్నుగా నిలిచి.. సర్వం తానై వ్యవహరించిన గనులశాఖ పూర్వ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డిని ఏసీబీ అధికారులు సెప్టెంబరు 26న హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. అనంతరం విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించింది. వెంకటరెడ్డిని విచారించాల్సి ఉన్నందున ఏడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు న్యాయమూర్తి.. బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఏసీబీ కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆటలతో ఆరోగ్యం... మనోవికాసం

చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలి - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





సంబేపల్లి (చైతన్యరథం): ఆటలు విద్యార్థులకు ఆరోగ్యంతో పాటు మనో వికాసాన్ని కలిగిస్తాయని రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పరికరాల పంపిణీ సందర్భంగా మంగళవారం ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ పిల్లలతో నిత్యం కనీసం అరగంట నుంచి గంట సమయమైనా ఆటలు ఆడించాలన్నారు. ప్రతి పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామ న్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యం అలవడుతుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపి ఆరోగ్యంగా ఉండాలన్నారు. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. రాయచోటిలో క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఇండోర్ గేమ్స్ సదుపాయాలను కల్పిస్తామన్నారు. క్రీడలలో ప్రతిభ చూపిన వారికి విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ సందర్భంగా సంబేపల్లి నివాసి అయిన ఎన్ఆర్ఐ భూషణం శశివర్మ లక్ష రూపాయల విలువ గల క్రీడా వస్తువులను సంబేపల్లి పాఠశాలకు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. దాతలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కూడా తాము పెరిగి పెద్దయిన తర్వాత సమాజం కోసం పాటుపడాలన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు పొందిన దేవప్రసాదరెడ్డిని దుశ్శాలువాతో సత్కరించారు.

ఏకలవ్య ఫౌండేషన్, చెకుముకి, స్వర్ణాంధ్ర విజన్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్‌లు నాగేశ్వర నాయుడు, శశిధర్ రెడ్డి, గోపాల్, ఓబీసీ మోర్చా డిస్ట్రిక్ ప్రెసిడెంట్ రేపన శివప్రసాద్, ఎన్నారై భూషణ్ శశివర్మ, మాజీ జెడ్పీటీసీ నరసారెడ్డి, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కొండ భాస్కర్ రెడ్డి, గొల్లపల్లి సుబ్బారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌లు రెడ్డి రాణి, రెడ్డి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం.. పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను తెలియజేస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గం మాచవరం రైస్‌మిల్ దగ్గర మంగళవారం మధ్యాహ్నం రోడ్లు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ లతో కలిసి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. మొక్కలు నాటి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై అవగాహన కలిగించేందుకు సైక్లోథాన్ సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో జిల్లావ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై కొన్ని రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 30 ఏళ్ల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో పెను మార్పులు తీసుకొచ్చారన్నారు. అదేవిధంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యావరణ పరిరక్షణకు 2014 నుంచి దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం అమలులో భాగంగా మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల సరిహద్దు ప్రాంతంలో మొక్కలు నాటి సుందరీకరణ పనుల కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకమన్నారు. ఈ క్రమంలో రహదారులకు ఇరువైపులా మొక్క లను నాటి ప్రకృతిని సంరక్షించాలని, ప్రతి ఒక్కరూ అన్ని గ్రామాలలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని మంత్రి కోరారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ప్రజల ఆలోచన విధానంలో మార్పులు తీసుకొస్తోందని, గృహాలు, కార్యాలయాలు, వాటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసుకుంటున్నార న్నారు. ప్రధాన మంత్రి నిర్ణయాలకు అనుగుణంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా స్వచ్ఛభారత్‌ను సాధించగలమని ఆకాంక్షిం చారు. జాతీయ రహదారి నుంచి పోర్టు అనుసంధాన రహదారి, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా హైవే అధికారులకు ఎంపీ బాలశౌరి సూచించారు.

పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణ సమతుల్యత బాగున్నప్పుడు సకాలంలో వర్షాలు కురిసి మానవ మనుగడ సుసంపన్నంగా ఉంటుందని, ప్లాస్టిక్ వినియోగాన్ని స్వచ్ఛందంగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పు రావాలని కోరారు. అనంతరం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం అవగాహనపై ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వ్యర్థాల నుంచి కళాకృతుల తయారీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా,రహదారుల మంత్రిత్వ శాఖ చీఫ్ ఇంజినీర్ రాకేష్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యం,కూటమి నాయకులు బండి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తులకే ప్రాధాన్యత ఇవ్వాలి

### ◆దసరా ఉత్సవాల నిర్వహణపై ఎంపి కేశినేని శివనాథ్ సమీక్ష

విజయవాడ (చైతన్యరథం): దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా అమ్మవారి దర్శనం అందరికీ అందేలా చూడాలని,



సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అధికారులకు సూచించారు. ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవ ఏర్పాట్లపై దుర్గా ఘాట్‌లోని మోడల్ గెస్ట్ హౌస్ నందు కమాండ్ కంట్రోల్ రూమ్‌లలో మంగళవారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ సృజన, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు సుజన చౌదరి, బొండా ఉమా మహేశ్వరరావు, గద్దె రామ్మోహన్‌లతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో కే.ఎస్.రామారావు శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రిపైకి వచ్చే భక్తుల కోసం సిద్ధం చేసిన ఏర్పాట్లు వివరించారు. మంత్రులు,ఎమ్మెల్యేలు అడిగిన సందేహాలకు దేవాదాయ శాఖ కమీషనర్ సత్యానారాయణ సమాధానం ఇచ్చారు. వారు ఇచ్చిన సలహాలు, సూచనలు నమోదు చేసుకున్నారు. ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు జరిగే శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భక్తులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని ఆలయ అధికారులకి ప్రజా ప్రతినిధులు సూచించారు.

# ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా



సత్తెనపల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పెన్షన్లు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒకేసారి వెయ్యి రూపాయలకు పెంచారని ఇది ప్రజా ప్రభుత్వమని టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. మంగళవారం సత్తెనపల్లి రూరల్ మండలం పెదమక్కెన గ్రామంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని పలు అభ్యుద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలోని పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ ఐదేళ్ల పరిపాలన సాగిందన్నారు. అభివృద్ధి పనులు నాటి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, కానీ కూటమి ప్రభుత్వం మాత్రం సంక్షేమం, అభివృద్ధిని ఒకే తాటిపై నడిపిస్తూ ముందుకు సాగుతోందని కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గుడివాడలో ప్రజా వేదిక కార్యక్రమం

### ◆ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం) : సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో మంచి ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలందరూ చైతన్యవంతులై ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. మంగళవారం గుడ్లవల్లేరు మండలంలో ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రజావినతుల స్వీకరించారు. ప్రజా వేదికలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి... సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజా వేదికలో ఇళ్ల స్థలాలు, పెన్షన్ల సమస్యలపై ప్రజల నుండి అధికంగా వినతులు వచ్చాయన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటుగా.... ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. ప్రజా వేదిక వినతుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము తెలియచేశారు. ప్రజల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు గ్రామాల వారీగా డేటా రూపొందిస్తున్నామని, ఇప్పటికే ఇళ్ల స్థలం పొందిన లబ్ధిదారులు వచ్చే ఏడాది మార్చి లోపు తమ గృహ నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. పర్యటనలో భాగంగా డోకిపర్రు గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును... ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. ప్రజావేదిక కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, డోకిపర్రు గ్రామ టీడీపీ నాయకులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి, జోగి వెంకటేశ్వరరావు, పూరెళ్ల శ్రీరాములు, చోరగుడి కోటేశ్వరరావు, ఊబ్బవరపు మహా లక్ష్మణుడు, నాగలక్ష్మి,చిన్న, జానీ, పెంజేంద్ర నాయకులు బొప్పన్న శివప్రసాద్, సుభాన్ ఖాన్, రేమల్లి పెంటయ్య, షేక్ సుభాని, శోభన ప్రకాష్, ఇన్చార్జ్ తాసిల్దార్ లోవరాజు, ఏవో ఇమ్రాన్, హౌసింగ్ డిఈ నాయక్,పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ఎన్డీయే కుటమి పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

### ◆పెద్ద చెరుకూరులో వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు, చైతన్యరథం: జిల్లా వ్యాప్తంగా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉదయం నుండే ఇంటింటికి వెళ్లి వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్లు అందజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 2వ డివిజన్ పెద్ద చెరుకూరులో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం అక్కడ జరిగిన ఆత్మీయ సమావేశంలో కోటంరెడ్డి ప్రసంగించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే పెంచిన పెన్షన్లు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు. పోలవరం పూర్తి చేయడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో రాజధాని అమరావతిని తీర్చిదిద్దేందుకు చంద్రబాబు వేగంగా అడుగులు ముందుకు వేస్తున్నారని కొనియాడారు. ఇచ్చిన ప్రతీ మాట, ప్రతీ హామీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని కోటంరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.



# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

### ◆శింగనమలలో ఇంటింటి పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల (చైతన్యరథం): నియోజకవర్గం, బుక్కరాయసముద్రం మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యి పింఛన్ దారుల ఇంటింటికి వెళ్లి,ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల పెంపు కార్యక్రమం చేపట్టి, పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా కుటుంబానికి భరోసా ఇచ్చినారని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ కొనియాడారు. ప్రతి నెల 1వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ....పేదలకు పండగ పర్వదినం అని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు. అలాగే గ్రామం మొత్తం తిరిగి మురికి కాలువలు శుభ్రం చేయాలని, అవసరమైన చోట వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, గ్రామంలో పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. అలాగే చెన్నంపల్లి గ్రామానికి చెందిన నాగప్ప ఆధ్వర్యంలో వాల్మీకి కులానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# పేదలకు ఆసరాగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

### ◆లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని మంగళవారం పండుగలా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం



పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణంలోని 15,16 వార్డు సచివాలయాల పరిధిలో పర్యటించి, ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. ఒకటో తేదీ తెల్లవారి ఆరు గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే మా కూటమి ప్రభుత్వానికి దీవెనలు అన్నారు. పింఛన్లు అందుకున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక కూమటి నేతలు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ (చైతన్యరథం): పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. మంగళవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక సచివాలయం వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా నిరుపేద లబ్ధిదారులకు ఎమ్మెల్యే నెహ్రూ స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే పింఛను అందిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# రాజకీయాలతో సంబంధం లేకుండా సేవ చేయడమే నా లక్ష్యం

◆బుచ్చిరెడ్డిపాళెం పట్టణ అభివృద్ధి కోసం పాటుపడుతా

◆అభివృద్ధే లక్ష్యంగా చైర్‌పర్సన్ సుప్రజ నాతో కలిసి నడిచారు

◆ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): రాజకీయాలు, ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యాఖ్యానించారు. వేమిరెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో బుచ్చిరెడ్డిపాళెం ఖాజా నగర్‌లో ఆల్ అమీన్ మసీదు ప్రాంగణంలో నిర్మించిన గృహ సముదాయాన్ని మంగళవారం నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా లెక్క చేయకుండా ఎన్నికలలో తమ విజయానికి కృషి చేసిన బుచ్చిరెడ్డిపాళెం ముస్లిం మైనారిటీ నాయకులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. దైవ కార్యంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణ అభివృద్ధి కోసం తనతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ ఛైర్ పర్సన్, కౌన్సిలర్లకు ఆమె అభినందనలు తెలియచేశారు. తెలుగుదేశంపార్టీకి చెందిన కొత్త, పాత కౌన్సిలర్లను సమన్వయం చేసుకొని బుచ్చి పట్టణానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. బుచ్చి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తనకు సహకరించాల్సిందిగా స్థానిక నాయకులను కోరారు. స్థానిక టీడీపీ మైనారిటీ నాయకులు బచ్చెభాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు ఎం వి శేషయ్య, బత్తుల హరికృష్ణ, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ తాళ్ళ స్వామి,యువ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ చంద్ర శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు శ్రీదేవి, కత్తి నాగరాజు, పఠాన్ నస్రీన్, రాచూరి సత్యం, ప్రసాద్, రహమత్ లతో పాటు స్థానిక నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెద్ద కొడుకు సీఎం చంద్రబాబునాయుడు

◆రాష్ట్ర టీడీపీ ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం.ధారు నాయక్



మైలవరం (చైతన్యరథం): పేదల పెద్దకొడుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం.ధారునాయక్ వ్యాఖ్యానించారు. మంగళవారం ఉదయం కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ పైరపాడు గ్రామంలో పేదలకు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ "పేదల పెద్దకొడుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు" అని అన్నారు. ప్రతి నెల రాష్ట్రంలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలో నేరుగా పేద వాళ్ళ ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రే 4000రూపాయలు పెన్షన్ అందించడం దేశ చరిత్రలో ఎక్కడా లేదని అన్నారు. అలాంటి నాయకుడుని రాష్ట్ర ప్రజలు పెద్ద కొడుకులా, ఇంటి బిడ్డగా భావిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోనే రాష్ట్రాన్ని సంక్షేమ, అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని, పెన్షన్ విధానాన్ని మన రాష్ట్రంలో అన్ని రకాల పెన్షన్లను రెట్టింపు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబుకె దక్కుతుందన్నారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్‌రెడ్డి

◆టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శ



విజయవాడ, చైతన్యరథం: గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌రెడ్డి తిరుమలలో అనేక అరాచకాలు చేశారని, చేసిన అపచారాలకు పశ్చాత్తాపం లేకపోగా ఎదురుదాడి చేయడమేమిటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. విజయవాడలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి వచ్చిన మొదట్లోనే తిరుమల బస్ టిక్కెట్లపై అన్యమత ప్రచారం చేయటం పెద్ద దుమారమే రేపిందన్నారు. ఇప్పటి వరకు అది ఎలా జరిగిందనేది స్పష్టంగా ప్రజలకు వివరించలేదన్నారు. తరతరాలుగా ఉంటున్న శ్రీవారి భూములను వేలం వేయాలని జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా దుమారం రేపిందని ఆయన విమర్శించారు. కొన్ని కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతినడమే కాక హిందువుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారని రమేష్ తెలిపారు. శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పణ కూడా వివాదానికి దారి తీసిందని, సతీ సమేతంగా సమర్పించాల్సిన పట్టువస్త్రాలను జగన్ ఒక్కడే సమర్పించి స్వామివారినే అవమానించారని ఆయన ధ్వజమెత్తారు. అన్య మతస్తులకు డిక్లరేషన్ విధానం తరతరాలుగా వస్తోందని, జగన్‌రెడ్డి కోసం ఈ డిక్లరేషన్ విధానాన్ని తొలగించే పరిస్థితి తెచ్చారని ఆయన విమర్శించారు. దాదాపు సంవత్సరానికి 450 సార్లు జరగాల్సిన అభిషేకాలను కేవలం సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే అంటే భక్తుల మనోభావాలు దెబ్బ తీయటం కదా? అని ఆయన ప్రశ్నించారు. జగన్‌రెడ్డి వచ్చాక అనేకసార్లు వివాదం అయిన టీటీడీలో అన్యమత ఉద్యోగుల వివాదం, మరొకసారి తెరపైకి వచ్చిందని ఆయన చెప్పారు. 9 మంది అన్యమత ఉద్యోగులపై విచారణకు హైకోర్టు ఆదేశించిందని ఆయన చెప్పారు. టీడీపీ హయాంలో పింక్ డైమండ్ పోయిందని జగన్ రెడ్డితో పాటు విజయసాయి రెడ్డి, రమణ దీక్షితులు చేసిన ఆరోపణలన్నీ ఫేక్ అని తేలిపోయిందని ఆయన తెలిపారు. జస్టిస్ డిపి వాధ్వ కమిటీ పింక్ డైమండ్ ఆరోపణలు అవాస్తవమని నివేదిక ఇచ్చిందని, దాంతో దీనిపై విచారణ అవసరం లేదని హైకోర్టు తేల్చిచెప్పిందని ఆయన తెలిపారు.

### విజనరీ నాయకుడు చంద్రబాబు

కూటమి పాలనలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారని పాతర్ల రమేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన ప్రజలకు సంతృప్తినిచ్చిందన్నారు. ప్రజల కోసమే చంద్రబాబు నిరంతరం పని చేస్తున్నారని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని విమర్శించారు. చంద్రబాబు లాంటి విజనరీ నాయకుడు రాష్ట్రానికి దొరకటం మన అదృష్టమన్నారు. వైసీపీ పాలనలో పారిశ్రామిక రంగం పడకేసిందని , చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుండే పారిశ్రామిక రంగానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఆయన తెలిపారు.

# త్వరలో కొత్త పింఛన్ల అర్జీల స్వీకరణ

◆టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు స్పష్టీకరణ

◆కామాటి వీధిలో దివ్యాంగురాలికి తొలి పింఛన్ అందజేత



నెల్లూరు, చైతన్యరథం: త్వరలోనే కొత్త పింఛన్ల మంజూరుకు అర్జీలు స్వీకరించనున్నట్లు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు తెలిపారు. నెల్లూరులోని 47 డివిజన్ కామాటి వీధిలో సోమవారం దివ్యాంగురాలికి తొలి పింఛన్‌ను సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, 47వ డివిజన్ ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ అందజేశారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పింఛన్ల మంజూరులో అనేక అవకతవకలు జరిగాయని విమర్శించారు. తమ టీడీపీ ప్రభుత్వంలో అర్హులైన వారికే పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ఐదేళ్ళలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న కూటమి హామీ దిశగా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చిందన్నారు. ఈ పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్ళలో 7.75 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 500 విద్యుత్ వాహన ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నాటి సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాజధాని లేని రాష్ట్రంగా మార్చేయగా కూటమి ప్రభుత్వం రాగానే అమరావతి రాజధానిగా పనులు తిరిగి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రమేష్, సుమన్ , ప్రమీల, రమ్య లత , చాణిక్య , మౌనిక , అనూష , కోకిల , మెహర్ నిసా , అలీ చాముండేశ్వరి, బూత్ కన్వీనర్ ముని కృష్ణ , కంచి రాధాకృష్ణ , ఆర్కాట్ శ్రీనివాసులు , బిఎల్ఏ బల్లువోలు చంద్ర, సీమకుర్తి వెంకటేశ్వర్లు , కలవకుంట భాస్కర్, నవీన్, డివిజన్ అధ్యక్షుడు చంగయ్య చారి , అద్దంకి చంద్ర , వీరమల్లు చంద్ర , ఏజాజ్ భాయ్ , మునిశేఖర్ ,పిల్ల ప్రసాద్ , ఫిరోజ్ భాయ్ , లోకేష్, సారిక , నాగలక్ష్మి , ప్రియాంక ,మేఘన, వందన , లావణ్య, సాయిరాం , నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం

◆ఈ మాట ప్రజలే చెబుతున్నారు : టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం) : సింగ్ నగర్‌లోని ఎమ్.కే.బేగ్ స్కూల్ నందు బందరు రోడ్డు రేడియో స్టేషన్ ఎదురుగా ఉన్న "జోస్ అలుకాస్" వారి సహకారంతో పాఠశాలకు, కళాశాలలకు కావాల్సిన కంప్యూటర్స్, మైక్ సెట్స్, కూలర్లు, ఐరన్ రాక్స్, సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జోస్ అలుకాస్ అనేది భారతదేశంలోనే ప్రముఖ ఆభరణాల బ్రాండ్‌లలో ఒకటి అని, ఈ బ్రాండ్ అధునాతన డిజైన్లు, అద్భుతమైన క్రాఫ్ట్‌మన్‌షిప్, అత్యుత్తమ నాణ్యతతో ప్రసిద్ధి ప్రజల ఒక ముద్ర వేసుకున్న సంస్థ అని, సెప్టెంబర్ 1 నాడు విజయవాడ నగరంలో వచ్చినటువంటి వరదలకు ఎన్నో పాఠశాలలు కాలేజీలు నీటమునిగి పాడైపోయినాయని, ఎంతోమంది ఆర్థికంగా నష్టపోయారని ప్రభుత్వం కూడా వరద నీటిలోనే సహాయక చర్యలు నిర్విరామంగా చేసి ప్రాణనష్టం జరగకుండా కాపాడగలిగామని, వరదలలో కూడా ఎంతోమందికి నిత్యావసర సరుకులు, బట్టలు, బిస్కెట్ ప్యాకెట్లు, బియ్యం, పంచదార, వంటివి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ఇతర సేవా గుణం కలిగినటువంటి వారు పంపిన ప్రతి ఒక్కటి ప్రజలకు అందించామన్నారు. వరదల తర్వాత నష్టపరిహారాన్ని కూడా గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వం ఇవ్వని రీతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ్రౌండ్ ఫ్లోర్‌లో వారికి 25వేల రూపాయలు ఆపైన వారికి పదివేల రూపాయలు ద్విచక్ర వాహనానికి మూడు వేల రూపాయలు ఎవరి ఖాతాలో వారికి వేయడం ద్వారా ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలందరూ తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్స్ యాజమాన్యంతో పాటు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షోభంలోనూ సంక్షేమం ఆగనివ్వని ప్రజాసారథి చంద్రబాబు

### ◆రేమిడిచర్లలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జీవీ, మక్కెన

వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమం ఆగనివ్వని నిజమైన ప్రజాసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కొనియాడారు. రూ.14లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా వచ్చినా ఇచ్చిన మాట కోసం నిలబడిన సీఎం చంద్రబాబు ఒకే ఒక్క సంతకంతో ఒక్కరోజులో రూ.3 వేల పింఛన్‌ను రూ.4వేలు చేసి చేశారన్నారు. విభిన్న ప్రతిభావంతులకు రూ.3 వేల పింఛన్‌ను రూ.6 వేలు చేశారని, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికే పరిమితమైన వారితో శాశ్వత అంగవైకల్యం ఉన్నవారికి రూ.15 వేల పింఛన్ ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకుంటున్నారని తెలిపారు. మంగళవారం బొల్లాపల్లి మండలం రేమిడిచర్లలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ శాసన సభ్యుల మధ్య మల్లికార్జునరావు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ... లక్షల కోట్ల అప్పులు చేసి జగన్ పింఛన్‌పై సంవత్సరానికి రూ.250 పెంచితే, ఒకేసారి రూ.వెయ్యి పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. వైసీపీ హయాంలో ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచలేదని, ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచలేక పోయారని, రాష్ట్రాన్ని ముంచేశారని మండిపడ్డారు. అవినీతితో రాష్ట్రాన్ని దోచుకున్నారని, ఇసుక, మద్యం, గ్రానైట్ సహా అన్నింట్లో దోపిడీ చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా పాసుపుస్తకాలపై వేలకు వేలు వసూలు చేయించి కోట్లు దండుకున్నారని, తహసీల్దార్లతోనూ వసూళ్లు చేయించి కుమారుడి ద్వారా ఆ డబ్బును తెప్పించుకున్నాడని విమర్శించారు. ఇప్పుడు



సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రామ లక్ష్మణుల్లా రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా, ప్రజలకు సంక్షేమాన్ని అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు ఎమ్మెల్యే జీవీ. యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీ మేరకు వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేయడంతో పాటు ఇంటింటికీ కుళాయి కనెక్షన్‌తో సురక్షిత మంచినీరు సరఫరా చేస్తామన్నారు. ఈ నెల 4న మంత్రి లోకేష్ దగ్గరకు వెళ్తున్నానని, వరికపూడిశెల ప్రాజెక్టు కూడా మాట్లాడతా అని, ఈ నెలలోనే సీఎం చంద్రబాబునూ కలిసి, త్వరగా నిధులు విడుదల చేసి వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సహకరించాలని కోరతానన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క ఊరులో కూడా తాగునీటి సమస్యను పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ ఇవ్వబోతున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కోసం 1500 బస్సులు కొనుగోలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి ఈ జన్మలో చంద్రబాబు నాయకత్వంలో ఒక ఎమ్మెల్యేగానో, గ్రామ సర్పంచిగానో ఈ విధంగా ప్రజలకు సేవ చేసుకోవాలంటే ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలంటే చంద్రబాబు ప్రభుత్వంలో పని చేయాలన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 నుంచి కొత్త పింఛన్ల మంజూరుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నా రని, విభిన్న ప్రతిభావంతులు ఉంటే సదరం సర్టిఫికెట్లు కూడా తెచ్చుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికి పింఛన్ అందించేందుకు కృషి చేస్తామని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇళ్లు ఇచ్చేందుకు భూములను గుర్తించి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఎన్టీఆర్ కాలనీలు నిర్మించి ఇస్తామని చెప్పారు. పేదలకు 3 సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకొని సంతోషంగా ఉండే విధంగా కృషి చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రెవెన్యూలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని, తలకాయలే మార్చారని, ఒకరి భూమిని మరొకరి పేరుతో ఆన్‌లైన్‌లో ఎక్కించారని, నిజమైన హక్కుదారులకు కొన్నిచోట్ల అన్యాయం జరిగిందని, ఎక్కడైతే తప్పులు జరిగాయో వాటిని సరిదిద్దాలని తహసీల్దార్‌కు సూచించారు. త్వరలోనే గ్రామగ్రామాన రెవెన్యూ సదస్సులో నిర్వహించి ఎక్కడైతే పేదలకు అన్యాయం జరిగిందో వారి ద్వారా అర్జీలు స్వీకరించి ఆ సమస్యను పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే ఇంటింటికీ మంచినీటి పథకంతో పాటు వరికపూడిశెల ప్రాజెక్టు, పేదలకు ఇళ్లు, ఎన్టీఆర్ కాలనీలు, అర్హులందరికీ పింఛన్లు ఇచ్చి ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మండల ఎండిఓ షేక్ గౌస్య బేగం, ఎమ్మార్వో సుధాకర్, జనసేన నాయకులు నిస్సంకర శ్రీనివాసరావు, గోవిందు నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, పెసల వెంకటనారాయణ, బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అరికట్ల వాసుదేవరెడ్డి, కోటనాయక్, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, దాసరి కోటేశ్వరరావు, రావూరి నారాయణ, వెంకట కోటయ్య, ముక్కపాటి వెంకటేశ్వర్లు ఇంకా పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ప్రభుత్వం మాది

### ◆అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి అండగా నిలిచిన గొట్టిపాటి లక్ష్మి

### ◆రూ.7 లక్షల ఆర్థిక సాయం అందజేత



దర్శి (చైతన్యరథం): 'మాది రైతు పక్షపాతి ప్రభుత్వం. రైతులను ఆదుకుంటాం. అండగా నిలిచతాం.' అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా దగా చేసిందని, సాగుపై కనీస శ్రద్ధ చూపలేదన్నారు. నీటి విడుదలలో నిర్లక్ష్యం వహించడంతో పాటు... ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు సకాలంలో అందించలేదని మండిపడ్డారు. సకాలంలో రైతులను జగన్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అప్పుల్లో కూరుకుపోయిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అప్పుల బాధతో మృతి చెందిన రైతు పులి వెంకటరెడ్డి కుటుంబానికి గొట్టిపాటి లక్ష్మి అండగా నిలిచారు. మంగళవారం రూ.7 లక్షల ఆర్థిక సాయాన్ని మృతుడి భార్య పులి సుబ్బరత్తమ్మకు అందజేశారు. రైతుభరోసా పేరుతో నాటి ప్రభుత్వం రైతులను దగా చేసిందని, కొనుగోలు చేసిన ధాన్యానికి సరైన మద్దతు ధర ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ధాన్యం డబ్బులను వెంటనే చెల్లించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయిని ఈఏడాది సాగర్ కాలువ నుంచి సాగు వస్తుందని రైతులు సంతోషంగా పంటలు వేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం సైతం రైతులకు పెట్టుబడి సాయం చేయడంతో పాటు సాగుపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పొలం పోదాం... పంటలను కాపాడదాం... అనే కార్యక్రమ ద్వారా అధికారులను సైతం పొలాలకు పంపించి సకాలంలో రైతులకు కావాల్సిన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు సరఫరా అయ్యేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ఆర్థిక సంక్షోభంలో సైతం రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వెనకాడడం లేదని, రైతు పక్షపాతి ప్రభుత్వంగా మన ప్రభుత్వం పని చేస్తుందని గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు.



## ఇది అధికారం కాదు.. ప్రజలిచ్చిన బాధ్యత

### ◆పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నేత మన్నవ సుబ్బారావు

పొన్నూరు (చైతన్యరథం): పెన్షన్ దారులందరూ ఆనందంతో ఉన్నారని టీడీపీ సీనియర్ నేత, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు మన్నవ సుబ్బారావు వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గంలోని పెదకాకాని గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ... గత ప్రభుత్వానికి వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్ల సమయం పట్టిందని, చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన కేవలం ఐదు నిమిషాల్లో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచారని అన్నారు. ఒక్కరోజులోనే సుమారు 62 లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక రికార్డు అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజే ఐదు సంతకాలతో ప్రజల జీవితాలు మార్చే ఐదు హామీలకు శ్రీకారం చుట్టారని, పెన్షన్ల పంపిణీ ఏడాదికి రూ.34వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. ప్రజలిచ్చింది అధికారం కాదు.. రాష్ట్ర పునర్ నిర్మాణ బాధ్యత అని తెలిపారు. 13 లక్షల కోట్ల అప్పులు, గాడితప్పిన వ్యవస్థలను చంద్రబాబు అనుభవంతో, అందరి సహకారంతో పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలివేటి మురళీకృష్ణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లిఖార్జునరావు, సీనియర్ నాయకులు క్రోసూరి పూర్ణచంద్రరావు, పాశం నవీన్, నల్లపునేని అమర్ నాథ్ బాబు, పాగోలు శివనాగ గోపి, పాగోలు రాము తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు ఉపాధి కల్పించండి

### ◆రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరవర ప్రసాద్‌కు వినతిపత్రం

### ◆టీడీపీ సీనియర్ గిరిజన నాయకులు తోకల నాగభూషణం

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరప్రసాద్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా గుంటూరు జిల్లా సీనియర్ గిరిజన



నాయకులు తోకల నాగభూషణం ఆధ్వర్యంలో నరహరిని కలిశారు. ఈ సందర్భంగా తోకల నాగభూషణం మాట్లాడుతూ... గిరిజన సమస్యలను నరహరి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఎన్డీయే ప్రభుత్వ కూటమి హామీ అయిన 20 లక్షల ఉద్యోగాలలో రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు అందించాలని తద్వార గిరిజన యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని నాగభూషణం నివేదించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరివర ప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో గిరిజనులు చాలా నష్టపోయారన్నారు. గిరిజన యువత ఉపాధి లేక ఇబ్బందులు పడ్డారు. సైకో పాలనలో గిరిజనులు సర్వం కోల్పోయారన్నారు. ఈ ప్రజా పాలన చంద్రబాబు ఆధ్వర్యంలో గిరిజనులకు నూరు శాతం ఉపాధి కల్పించేలా చేయాలని ఎన్డీయే ప్రభుత్వం సిద్ధంగా ఉందని మాట ఇచ్చారు. ఖచ్చితంగా పార్టీ హైకమెండ్ దృష్టికి తీసుకువెళ్తానని గిరిజనులకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ మరియు గిరిజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగన్న గూడెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలు మేరకు బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలో ఎన్టీఆర్ బరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఇంటింటికి తిరిగి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపిటిసి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, పుసులూరు శ్రీనివాస్ రావు, దేవరకొండ వెంకటేశ్వరరావు, కనికెల్లి శేషగిరిరావు, సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ సి.హెచ్ ప్రసాద్, డిజిటల్ అసిస్టెంట్ జయమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నజీమున్నీసా, రైతు బరోసా అసిస్టెంట్ సంధ్యా, పంచాయతీ అసిస్టెంటు అశోక్ పాల్గొన్నారు.



# సొంతగడ్డపై టీమిండియా చారిత్రాత్మక విజయం..

## బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్! - 2-0తో సిరీస్ కైవసం






సొంతగడ్డపై టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకొంది. ఫలితం తేలడం కష్టమనుకున్న రెండో టెస్టులో రోహిత్ సేన చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. కాన్పూర్ వేదికగా మంగళవారం ముగిసిన ఈ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఫలితం కోసం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ రచించిన వ్యూహం ఫలించింది. వర్షం కారణంగా ఈ మ్యాచ్‌లో రెండున్నర రోజుల ఆట తుడిచి పెట్టుకుపోయిన విషయం తెలిసిందే. అయినా అటాకింగ్ గేమ్‌తో విజయంపై కన్నేసిన టీమిండియా.. అసాధారణ ప్రదర్శనతో చారిత్రాత్మక విజయాన్నందుకుంది.

95 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లకు 96 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ రోహిత్ శర్మ(8), శుభ్‌మన్ గిల్(6) విఫలమైనా.. యశస్వి జైస్వాల్(45 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 51)హాఫ్ సెంచరీతో రాణించాడు. విన్నింగ్ షాట్ కోసం ప్రయత్నించి యశస్వి జైస్వాల్ ఔటవ్వగా.. రిషభ్ పంత్ సాయంతో విరాట్ కోహ్లీ(25 నాటౌట్) భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

**బంగ్లాదేశ్ 146 ఆలౌట్**

అంతకుముందు 26/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో చివరి రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో 146 పరుగులకు కుప్పకూలింది. తొలి సెషన్‌లోనే బంగ్లా ఇన్నింగ్స్‌ను ముగించాలనే లక్ష్యాన్ని భారత బౌలర్లు అందుకున్నారు. కెప్టెన్, కోచ్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. అశ్విన్, జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా మూడేసి వికెట్లు తీయగా.. ఆకాశ్ దీప్ ఒక వికెట్ పడగొట్టాడు.

బంగ్లాదేశ్ బ్యాటర్లలో ఓపెనర్ షెడ్‌మన్ ఇస్లామ్(101 బంతుల్లో 10 ఫోర్లతో 50) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా..ముష్ఫికర్ రహీమ్(63 బంతుల్లో 37) భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 52 పరుగుల ఆధిక్యం లభించడంతో భారత్ ముందు 95 పరుగుల లక్ష్యమే నమోదైంది. ఇంకా రెండు సెషన్ల ఆట మిగిలి ఉంది.

**అటాకింగ్ గేమ్‌తో..**

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 233 పరుగులకు ఆలౌటైంది. మోమినుల్ హక్ (194 బంతుల్లో, 17 ఫోర్లు, 1 సిక్సర్‌తో 107 నాటౌట్) అజేయ శతకంతో సత్తాచాటాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా (3/50) మూడు వికెట్లు తీయగా... మహ్మద్ సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్, ఆకాశ్ దీప్ రెండేసి వికెట్లు పడగొట్టారు. రవీంద్ర జడేజాకు ఒక వికెట్ దక్కింది.

అనంతరం భారత్.. తొలి ఇన్నింగ్స్‌ను 285/9 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. వ్యూహాత్మకంగా 34.4 ఓవర్లు మాత్రమే ఆడిన టీమిండియా.. బంగ్లాదేశ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని అందుకుంది.

## బౌలర్ల అసాధారణ ప్రదర్శనతోనే విజయం: రోహిత్ శర్మ



బౌలర్ల అసాధారణ ప్రదర్శనతోనే బంగ్లాదేశ్‌తో రెండో టెస్ట్‌లో విజయం సాధించామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. పిచ్ అనుకూలంగా లేకున్నా భారత బౌలర్లు అద్భుతం చేశారని కొనియాడాడు.

ఫలితం అసాధ్యమనుకున్న ఈ మ్యాచ్‌లో టీమిండియా అటాకింగ్ అప్రోచ్‌తో విజయాన్నందుకుంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రోహిత్ శర్మ.. బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో పాటు బ్యాటర్లు రిస్క్ తీసుకొని ఆడటంతో విజయం దక్కిందని తెలిపాడు. ఫలితం కోసం 100 పరుగులకు ఆలౌటైనా పర్వాలేదని భావించి దూకుడుగా ఆడామని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. గౌతం గంభీర్‌తో పని చేయడంపై కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

'జీవితంలో ముందుకు సాగుతూనే ఉండాలి. కొన్నిసార్లు వేర్వేరు వ్యక్తులతో పనిచేయాల్సి వస్తుంది. రాహుల్ భాయ్ వీడ్కోలు పలికాడు. అతనితో మేం అద్భుతమైన సమయాన్ని గడిపాం. అతను దూరమైనా జట్టుగా ముందుగా సాగుతున్నాం. గౌతమ్ గంభీర్‌తో నేను కలిసి ఆడాను. అతను ఎలాంటి మనస్తత్వంతో వస్తాడో తెలుసు. అతని కెరీర్ ప్రారంభంలోనే ఈ సిరీస్ విజయం మంచి ఆరంభం.

రెండున్నర రోజుల ఆట తుడిచిపెట్టుకుపోయిన తర్వాత ఫలితం రాబట్టడంపైనే బాగా ఆలోచించాం. నాలుగో రోజు ఆటలో వీలైనంత త్వరగా బంగ్లాదేశ్‌ను ఆలౌట్ చేయాలనుకున్నాం. మేం వారు చేసే పరుగులను ఏ మాత్రం చూడలేదు. ఎన్ని ఓవర్లు బౌలింగ్ చేస్తున్నామనేదానికే ప్రాధాన్యత ఇచ్చాం. వారిని త్వరగా ఆలౌట్ చేసి బ్యాటింగ్‌లో రాణించాలనుకున్నాం.

పిచ్ బౌలర్లకు ఏమాత్రం సహకరించలేదు. అయినా బౌలర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. బ్యాటర్లు రిస్క్ తీసుకొని ఆడారు. 100-150 పరుగులకే ఆలౌటైనా సరే అనే రీతిలో దూకుడుగా ఆడాం. విజయం కావాలంటే రిస్క్ తీసుకోక తప్పదని భావించాం. ఆకాశ్ దీప్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అతనికి చాలా దేశవాళీ క్రికెట్ ఆడిన అనుభవం ఉంది.

మా అంచనాలకు తగ్గట్లు అతను రాణించాడు. ఏ మాత్రం అలిసిపోకుండా సుదీర్ఘ స్పెల్స్ బౌలింగ్ చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో అవకాశం ఇస్తే చెలరేగే బౌలర్లను సిద్ధం చేయాలనుకుంటున్నాం. బెంచ్ బలాన్ని పెంచాలనుకుంటున్నాం. కిక్కిరిసిన షెడ్యూల్ నేపథ్యంలో ఆటగాళ్లు గాయపడే ప్రమాదం పొంచి ఉంది. ఈ క్రమంలోనే వారిని రిప్లేస్ చేసే సత్తా కలిగిన ఆటగాళ్లను సిద్ధం చేస్తున్నాం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

## ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌కు రుతురాజ్?




దేశవాళీ క్రికెట్‌లో మంచి ప్రదర్శన చేసినప్పటికీ భారత యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ బంగ్లాదేశ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు జట్టులో చోటు దక్కని విషయం తెలిసిందే. దీంతో సోషల్ మీడియా వేదికగా బీసీసీఐ, సెలక్షన్ కమిటీపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. ఈనేపథ్యంలో భారత జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ రుతురాజ్ విషయంలో పెద్ద ప్రణాళికతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఆస్ట్రేలియాతో జరగనున్న ఐదు మ్యాచ్ల టెస్ట్ సిరీస్‌కు గైక్వాడ్‌ని మూడో ఓపెనర్‌గా తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

'ఓపెనర్లుగా ఉన్న యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌కి బంగ్లాదేశ్ టీ20 సిరీస్‌కి విశ్రాంతి ఇచ్చినప్పటికీ గైక్వాడ్‌ని ఎంపిక చేయలేదనే విషయంలో తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. భారత జట్టు మేనేజ్‌మెంట్, సెలక్టర్లు అతడిని ఆస్ట్రేలియా సిరీస్‌లో మూడో ఓపెనర్గా ఆడించాలనే ఆలోచనతో ఉన్నారు. సుదీర్ఘ ఫార్మాట్‌లో రాణించాలంటే ఫిట్‌గా ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే బంగ్లా టీ20కి ఎంపిక చేయలేదు. ఇరానీ కప్‌లో మంచి ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నారు' అని విశ్వసనీయవర్గం తెలిపింది. అయితే ఈ నెలలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌లోను అతడిని తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

ఇదిలాఉండగా, ఐపీఎల్ 2024లో చెన్నై సూపర్‌కింగ్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన రుతురాజ్.. తన కెరీర్‌లో వెస్టిండీస్, దక్షిణాఫ్రికా టెస్ట్ మ్యాచ్‌లకు ఎంపికయ్యాడు. కానీ అక్కడ అంతగా ఆకట్టుకోలేక పోయాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు అందుబాటులో ఉంటాడనుకున్నప్పటికీ వ్యక్తిగత కారణాల వల్ల జట్టు నుంచి వైదొలిగాడు. దీంతో అతడి స్థానంలో యశస్వి జైస్వాల్ని తీసుకున్నారు. ఇటీవల జరిగిన దులీప్ ట్రోఫీలో ఇండియా సి జట్టుకి నాయకత్వం వహించిన విషయం తెలిసిందే.

## టెస్ట్‌ల్లో అత్యధిక రన్ రేట్‌తో భారత్ వరల్డ్ రికార్డ్!

టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా చరిత్ర సృష్టించింది. 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి అత్యధిక రన్‌రేట్ నమోదు చేసిన తొలి జట్టుగా చరిత్రకెక్కింది. బంగ్లాదేశ్‌తో కాన్పూర్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌తో రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా ఈ ఫీట్ సాధించింది.

ఫలితం అసాధ్యమనుకున్న ఈ మ్యాచ్‌లో అటాకింగ్ అప్రోచ్‌తో టీమిండియా సంచలన విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో టీమిండియా 7.36 రన్ రేట్ నమోదు చేసింది. ఈ క్రమంలో సౌతాఫ్రికా రికార్డ్‌ను బద్దలు కొట్టింది.

**సఫారీ రికార్డ్ బ్రేక్..**

2005లో జింబాబ్వేతో కేప్‌టౌన్ వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా రెండు ఇన్నింగ్స్‌ల్లో 6.80 రన్ రేట్ నమోదు చేసింది. ఇప్పటి వరకు ఇదే హయ్యెస్ట్ కాగా.. తాజాగా భారత్ 7.36 రన్‌రేట్‌తో అధిగమించింది. ఈ జాబితాలో ఇంగ్లండ్(6.73), (6.43), (5.73) రన్ రేట్స్‌తో తర్వాతి స్థానాల్లో కొనసాగుతోంది.

2022లో రావల్పిండి వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 6.73 రన్ రేట్ నమోదు చేసింది. 2023లో లార్డ్స్ వేదికగా ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో 6.43 రన్ రేట్, 2005లో బంగ్లాదేశ్‌తో 5.73 రన్ రేట్‌తో పరుగులు చేసింది.

**నాలుగో జట్టుగా భారత్..**

టెస్ట్‌ల్లో అత్యధిక విజయాలు సాధించిన నాలుగో జట్టుగా టీమిండియా నిలిచింది. 180 విజయాలతో ఈ జాబితాలోని సౌతాఫ్రికాను వెనక్కినెట్టింది. 414 విజయాలతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా.. 397 విజయాలతో ఇంగ్లండ్, 183 విజయాలతో వెస్టిండీస్ భారత్ కంటే ముందున్నాయి.

**అత్యధిక సిరీస్ విజయాలు..**

సొంతగడ్డపై వరుసగా అత్యధిక టెస్ట్ సిరీస్‌లు గెలిచిన జట్టుగానూ టీమిండియా రికార్డ్ సాధించింది. 2013 నుంచి 2024 మధ్య టీమిండియా వరుసగా 18 టెస్ట్ సిరీస్‌లను కైవసం చేసుకుంది. ఈ జాబితాలో భారత్ తర్వాత ఆస్ట్రేలియా(1994-2000 మధ్య 10 టెస్ట్ సిరీస్ విజయాలు), (2004-2008 మధ్య 10 టెస్ట్ సిరీస్ విజయాలు) ఉండగా.. వెస్టిండీస్(1976-1986 మధ్య 8 సిరీస్ విజయాలు), న్యూజిలాండ్(2017-2020 మధ్య 8 సిరీస్ విజయాలు) నాలుగు, ఐదో స్థానాల్లో కొనసాగుతున్నాయి.

**తక్కువ బంతులతో విజయం..**

టెస్ట్ క్రికెట్‌లో అతి తక్కువ బంతులు ఎదుర్కొన్న విజయం సాధించిన రెండో జట్టుగా టీమిండియా నిలిచింది. బంగ్లాదేశ్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా మొత్తం 281 బంతులు మాత్రమే ఎదుర్కొంది. ఈ జాబితాలో ఇంగ్లండ్ అగ్రస్థానంలో నిలిచింది. 1935లో బ్రిడ్జ్‌టౌన్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 276 బంతుల్లోనే గెలుపొందింది.

# మళ్లీ జూనియర్ డాక్టర్ల ఆందోళన

**◆కోల్‌కతా ట్రైనీ వైద్యురాలి హత్యాచార కేసు**



కోల్‌కతా: ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ వైద్యురాలి హత్యాచారం అనంతరం జరిగిన చర్చల్లో తమ డిమాండ్లు నెరవేర్చడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై జూనియర్ డాక్టర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మంగళవారం వారు మరోమారు నిరవధిక ఆందోళనకు దిగారు. రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో వైద్యులకు రక్షణతోపాటు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన చేపట్టినట్లు జూనియర్ డాక్టర్లు ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించలేదని పేర్కొన్నారు. దీంతో మరో మార్గం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ ట్రైనీ వైద్యురాలి హత్యాచార కేసులో సీబీఐ దర్యాప్తు చాలా నెమ్మదిగా జరుగుతున్నదన్నారు. ఈ హత్య కేసుకు సంబంధించిన ఇప్పటి వరకు నిజమైన దోషులను సీబీఐ అరెస్ట్ చేయలేదని ఈ సందర్భంగా వారు విమర్శించారు. ఈ హత్యాచార కేసు దర్యాప్తులో సుప్రీంకోర్టు గతంలో చొరవ తీసుకుందన్నారు. కానీ ఆ తర్వాత ఈ కేసులో వాయిదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. దీంతో ఈ కేసు విచారణలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఏడాది ఆగస్ట్ 9వ తేదీ ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో 31 ఏళ్ల ట్రైనీ వైద్యురాలు హత్యాచారానికి గురైంది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ఆమెకు న్యాయం జరగాలంటూ జూనియర్ డాక్టర్లు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక ఆందోళన బాట పట్టారు. దీంతో మమతా బెనర్జీ ప్రభుత్వం రంగంలోకి దిగి వారితో చర్చలకు ఆహ్వానించింది. ఆ క్రమంలో పలు డిమాండ్లను జూనియర్ డాక్టర్లు తెరపైకి తీసుకువచ్చారు. వాటిలో కొన్నింటిని నెరవేర్చేందుకు మమత ప్రభుత్వం అంగీకరించింది.

దీంతో ఆసుపత్రుల్లో పాక్షిక సేవలు అందించేందుకు జూనియర్ డాక్టర్లు 10 రోజుల క్రితం తమ సమ్మెను విరమించారు. కానీ ఈ కాల వ్యవధిలో మమతా బెనర్జీ ప్రభుత్వం ఆసుపత్రుల వద్ద భద్రతను పెంచలేదు. అలాగే ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాలను సైతం మెరుగుపరచలేదు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలోని పలువురు కీలక ఉన్నతాధికారులను సైతం బదిలీ చేయలేదు. అందుకు నిరసనగా జూనియర్ డాక్టర్లు మరోమారు ఆందోళన బాట చేపట్టారు.



## నటుడు గోవిందాకు బుల్లెట్ గాయం

ముంబై: బాలీవుడ్ నటుడు గోవింద ఇంట్లో గన్ మిస్ ఫైర్ అయింది. దీంతో గోవింద కాలిలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయమైంది. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం నటుడు గోవింద ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మంగళవారం తెల్లవారు జామున నటుడు గోవింద లైసెన్స్‌డు గన్ శుభ్రం చేస్తున్న క్రమంలో లాక్ ఓపెన్ కావడంతో ఒక్కసారిగా గన్ పేలింది. బుల్లెట్ ఆయన కాలిలోకి చొచ్చుకుపోయింది. వెంటనే ఆయన కుటుంబ సభ్యులు సమీప ఆస్పత్రికి తరలించారు. అయితే ఈ ఘటనపై పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని గన్ సీజ్ చేసి దర్యాప్తు చేపట్టారు.

## భూకుంభకోణం భూములు వెనక్కి

**◆అంగీకరించిన 'ముడా'**

బెంగళూరు: 'భూ కుంభకోణం' వ్యవహారం కర్నాటకలో తీవ్ర చర్చనీయాంశమవుతున్న వేళ మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సతీమణి చేసిన ప్రకటనతో ఆ భూముల్ని తిరిగి తీసుకునేందుకు 'ముడా' అంగీకరించింది. ఈ కుంభకోణం సీఎం సిద్ధరామయ్యకు తలనొప్పిగా మారడంతో ఆ భూముల్ని వెనక్కి ఇచ్చేస్తామని ఆయన సతీమణి పార్వతి సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే.

అవినీతి మరకలేని తన భర్త రాజకీయ జీవితానికి ముప్పు తెస్తున్న 'ముడా'కు చెందిన 14 ప్లాట్లు తిరిగి అదే సంస్థకు ఇచ్చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. "మా అన్నయ్య పసుపు కుంకుమల కింద ఇచ్చిన ఈ ప్లాట్లు ఇంత రాద్ధాంతం చేస్తాయని ఊహించలేదు. నా భర్త గౌరవం, ఘనతకు మించి ఈ ఆస్తులు పెద్దవి కావు. ఇన్నేళ్లు ఆయన అధికారం నుంచి ఏమీ ఆశించని మాకు ఈ ఆస్తులు తృణప్రాయం. అందుకే ఈ స్థలాలను తిరిగి ముడాకు అప్పగిస్తున్నా. ఈ విషయంలో నా భర్త అభిప్రాయం ఏమిటో తెలియదు. నా కుటుంబ సభ్యులతోనూ చర్చించకుండా నాకు నేనుగా తీసుకున్న నిర్ణయమిది. ఈ ఆరోపణలు వినిపించిన రోజే ఈ నిర్ణయం తీసుకోవాలనుకున్నా. నా భర్త రాజకీయ కుట్రలో మరింత నష్టపోతున్నాడని తెలిసి ఈ నిర్ణయం తీసుకున్నా. అవసరమైతే దర్యాప్తునకు సహకరిస్తా. రాజకీయ రంగానికి దూరంగా ఉండే నాలాంటి మహిళలను వివాదాల్లోకి లాగొద్దు' అని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ముడా అధికారులు భూములు వెనక్కి తీసుకునేందుకు అంగీకరించారు.

# జెండాపై ఏనుగు బొమ్మలకు అభ్యంతరం లేదు

**◆ప్రముఖ హీరో విజయ్ పార్టీకి ఈసీ ఊరట**

చెన్నై: ప్రముఖ సినీ నటుడు విజయ్ ప్రారంభించిన తమిళగ వెట్రికళగం (టీవీకే) పతాకంలో ఏనుగు బొమ్మలకు ఎలాంటి అభ్యంతరాలు తెలుపలేమంటూ కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు టీవీకే అధిష్టానానికి లేఖ రాసింది. ఆగస్టు 22న విజయ్ పార్టీ పతాకాన్ని పరిచయం చేశారు. ఆ జెండా మధ్యలో రెండు ఏనుగుల బొమ్మలు ఉండటంతో ఏనుగు తమ పార్టీ చిహ్నమంటూ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) పేర్కొంది. అంతటితో ఆగకుండా విజయ్ పార్టీ పతాకంలో ఏనుగుల బొమ్మలను తొలగించేలా ఆదేశించాలని బీఎస్పీ కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు బీఎస్పీకి ప్రత్యుత్తరం ఇచ్చారు. అందులో రాజకీయ పార్టీల జెండాల్లో ఉండే చిహ్నాలు, రూపాలకు



సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి ఆదేశాలు ఇవ్వదని, జెండాలోని చిహ్నాలకు తమ సంఘం నిబంధనలు వర్తించవని స్పష్టం చేసింది. రాజకీయ పార్టీల జెండాల వ్యవహారాల్లో కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకునే ప్రసక్తి కూడా లేదని స్పష్టం చేసింది. టీవీకే పతాకంపై ఎలాంటి అభ్యంతరాలు తెలుపలేమంటూ బీఎస్పీకి పంపిన లేఖలో ఈసీ అధికారులు వెల్లడించారు. అదే సమయంలో టీవీకే ఎన్నికల సంఘంలో ఏనుగు చిహ్నాన్ని ఉపయోగించేందుకు వీలులేదని కూడా హెచ్చరించారు. బీఎస్పీకి కేంద్ర ఎన్నికల సంఘం పంపిన ప్రత్యుత్తరానికి సంబంధించిన నకలు టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్‌కు అందటంతో ఆ పార్టీ శ్రేణుల సంతోషానికి పట్టపగ్గాల్లేకపోయింది.

ఇదిలావుండగా విక్రవాండిలో అక్టోబర్ 27న జరుగనున్న టీవీకే తొలి మహానాడు ఏర్పాట్లపై ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ జిల్లాలవారీగా సమీక్ష జరుపుతున్నారు. ఆ మేరకు తిరువారూరు, కుంభకోణం, తంజావూరు జిల్లాల్లో ఆయా జిల్లా శాఖల నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. మహానాడుకు ఆయా జిల్లాల నుండి వేల సంఖ్యలో కార్యకర్తలను తరలించే ఏర్పాట్లపై ఆయన జిల్లా శాఖ నాయకులతో చర్చలు జరిపారు. మహానాడు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపటం ఖాయమని, ఆ ఉత్సాహంతో అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై అందరూ దృష్టిసారించి పార్టీ విజయానికి పాటుపడాలని బుస్సీ ఆనంద్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధించి, విజయ్ ముఖ్యమంత్రి కావటం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జమ్మూకశ్మీర్‌లో ముగిసిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

**◆65.65 శాతం ఓటింగ్ నమోదు**

శ్రీనగర్ : జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తుది విడత పోలింగ్ మంగళవారం ముగిసింది. 65.65 శాతం పోలింగ్ నమోదైంది. భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా పోలింగ్ ముగిసినట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. తుది విడత పోలింగ్‌లో భాగంగా 40 సీట్లలో పోలింగ్ జరుగగా, 24 సీట్లు జమ్మూలోనూ, 16 సీట్లు కాశ్మీర్‌లోనూ ఉన్నాయి. అత్యధికంగా సాంబ జిల్లాలో 75.43 శాతం పోలింగ్ నమోదు కాగా,



అత్యల్పంగా బారాముల్లాలో 55.73 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్‌కు ముందు ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న ప్రజాస్వామ్య పండుగలో (ఎన్నికల్లో) పెద్ద సంఖ్యలో ఓటర్లు పాల్గొనాలని పిలుపునిచ్చింది. అందుకు అనుగుణంగా గణనీయంగా ఓటర్లు పోలింగ్ బూత్‌లకు తరలి వచ్చారు. మూడు విడతల పోలింగ్‌లో భాగంగా తొలి విడత పోలింగ్ సెప్టెంబర్ 18న జరుగగా, 65.52 శాతం పోలింగ్ నమోదైంది. సెప్టెంబర్ 25న జరిగిన రెండో విడత పోలింగ్‌లో 57.31 శాతం పోలింగ్ నమోదైంది. అక్టోబర్ 8న ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తారు.

# కాంగ్రెస్ తీరుతో దేశ ఐక్యతకు విఘాతం:మోదీ



పల్వల్: కుల, మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ ఐక్యతను విచ్ఛినం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాన నరేంద్ర మోదీ విమర్శించారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్వల్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. కుల రాజకీయాలు, అవినీతి, రిజర్వేషన్లతో సహా పలు అంశాలపై కాంగ్రెస్‌ను తప్పుపట్టారు.

"ఒక సామాన్య కార్యకర్తగా చాలాకాలంగా హర్యానా రాజకీయాలను ఆమూలాగ్రంగా నేను గమనించాను. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను కలుసుకునే అవకాశం ఇటీవల నాకు కలిగింది. ఈ ఎన్నికలకు సంబంధించిన ఇదే నా చివరి ర్యాలీ. అయితే ఇది ఒక ప్రత్యేకమైన ర్యాలీగా ఎప్పటికీ గుర్తుండిపోయేలా మీరు చేశారు" అని మోదీ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ రామమందిర నిర్మాణానికి అడ్డుపడిందని, జమ్మూకశ్మీర్‌లో సంపూర్ణంగా రాజ్యాంగాన్ని అమలు కానీయలేదని, అసెంబ్లీల్లో, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ పాటించలేదని, దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించలేదని, కేవలం సొంత కుటుంబం కోసమే పనిచేసిందని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నో పాపాలు చేసినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే కలలు కంటోందని అన్నారు. కులతత్వాన్ని ప్రచారం చేస్తూ దేశభక్తిని అణగదొక్కాలని కాంగ్రెస్ చూస్తోందన్నారు. దేశభక్తుల ఐక్యతను దెబ్బతీయాలనుకుంటోందని ఆరోపించారు. హర్యానా ప్రజలు సమైక్యంగా నిలిచి అభివృద్ధికే ఓటు వేయాలని కోరారు. దేశాన్ని ప్రేమించే వారంతా ఐక్యంగా ఉంటామని హర్యానా ప్రజలు ప్రతిన పూనాలన్నారు.

## ఆస్పత్రిలో రజనీకాంత్



చెన్నై: సూపర్‌స్టార్ రజనీకాంత్ చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేరారు. తీవ్ర కడుపు నొప్పితో ఆయన చేరినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. రజనీకాంత్ ఆరోగ్య పరిస్థితిపై కంగారు పడుతున్న ఫ్యాన్స్‌కి ఆయన శ్రేయోభిలాషులు, అభిమానులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అపోలో యాజమాన్యం రజనీ హెల్త్‌పై బులిటెన్ విడుదల చేసింది. ఆయన హృదయం నుండి బయటకు వచ్చే ప్రధాన రక్తనాళంలో వాపు వచ్చిందని డాక్టర్లు తెలిపారు. దీనికి చికిత్సను సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి సతీష్ దగ్గరుండి జరిపించారు. ఆయన రక్తనాళంలో వచ్చిన వాపుకి స్టెంట్ వేసినట్లు తెలిపారు. అలాగే ఎండోవాస్కులర్ రిపేర్ ప్రణాళికాబద్ధంగా సాగిందని ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సూపర్ స్టార్‌ని మరో రెండు మూడు రోజుల్లో హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ చేస్తామని వెల్లడించారు.

# బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం

## బస్సు దగ్ధం: 25 మంది చిన్నారుల దుర్మరణం



థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి టీచర్లు తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ఘటనలో మొత్తం 25 మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్‌ల్యాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా మృతులకు సంతాపం తెలిపారు. విద్యార్థులు ట్రిప్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది.



థాయ్‌ల్యాండ్ రవాణశాఖా మంత్రి ఈ ప్రమాదం వివరాలను వెల్లడించింది. "మొత్తం 44 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వీరిలో 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇప్పటివరకు 16 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లను రక్షించారు.

మిగిలిన వారి విషయంపై ఇంకా స్పష్టత లేదు" అని పేర్కొన్నారు. ఇటీరియర్ మంత్రి అనుతిన్ చర్నవిరకుల్ మాట్లాడుతూ మృతుల సంఖ్యను ఇంకా ధ్రువీకరించలేమని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన వారి సంఖ్య ఆధారంగా.. 25 మంది చనిపోయి ఉండొచ్చన్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా.. మృతదేహాలు ఇంకా బస్సులోనే ఉండిపోవడం గమనార్హం.

ఈ ప్రమాదంపై ఆన్‌లైన్‌లో పోస్టు అయిన వీడియోల్లో బస్సు నుంచి నల్లటి పొగ, భారీగా మంటలు ఎగసిపడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల వయస్సు ఇతర వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఒక టైరు పేలిపోయినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ సంస్థ తాము 10కి పైగా మృతదేహాలను చూసినట్లు ఫేస్‌బుక్‌లో పేర్కొంది.

# హెజ్‌బొల్లా సరిహద్దుల్లో 600 మంది భారత్ జవాన్లు



ఇజ్రాయెల్- హెజ్‌బొల్లాల మధ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్- లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారతీయ సైనికులను మోహరించినట్లు సెంటర్ ఫర్ జాయింట్ వార్ ఫేర్ స్టడీస్ మాజీ డైరెక్టర్ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

'ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో 120 కి.మీ.ల బ్లూలైన్ వెంబడి 600 మంది భారతీయ సైనికులను మోహరించారు. మన సైనికుల భద్రత చాలా ముఖ్యమైనది. ఆ ప్రాంతం నుంచి మన సైన్యాన్ని వెనక్కి తీసుకోవడంపై భారత్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదు. కానీ, వారి శ్రేయస్సును తెలుసుకునేందుకు వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటుంది. పశ్చిమాసియాలో భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలు బహుముఖంగా ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో మన సంబంధం ప్రత్యేకించి రక్షణ రంగంలో ముఖ్యమైనది. అయితే, ఈ వివాదంలో ఇరాన్ భారత్‌కు సంబంధించిన విషయాలను క్లిష్టతరం చేస్తుంది. మా కనెక్టివిటీ ప్రాజెక్టులు ముఖ్యంగా చబహార్ పోర్టుకు ఇరాన్ కీలకం' అని ఆయన పేర్కొన్నారు.

ఇక, ఈ యుద్ధం కారణంగా చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే అది నేరుగా భారత్ ఆర్థికవృద్ధిని ప్రభావితం చేస్తుందని అశోక్ కుమార్ అభిప్రాయపడ్డారు. పరిస్థితి మరింత క్షీణిస్తే గల్ఫ్ లో పనిచేస్తున్న 9 మిలియన్ల మంది భారతీయుల శ్రేయస్సు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. అదేవిధంగా భారత్ దేశీయ ఉత్పత్తులను, రష్యా వంటి ఇతర వనరుల నుంచి దిగుమతులను పెంచడంతో సంభావ్య అంతరాయాలను తగ్గిస్తుందన్నారు. వివాదం ఎదురయ్యే ఏవైనా సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ దౌత్యపరంగా నిమగ్నమై ఉండాలన్నారు.

ఇదిలాఉండగా.. హెజ్ బొల్లాలోని సరిహద్దుల్లోని శత్రు సైనికులను లక్ష్యంగా చేసుకొని దక్షిణ లెబనాన్లో గ్రామాలపై దాడులు ప్రారంభించినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ పేర్కొంది. ఇక, ఈ దాడులను తాము సమర్థవంతంగా ఎదుర్కొంటామని హెజ్‌బొల్లా తెలిపింది.

# ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడి..

### - అమెరికా హెచ్చరికలు బేఖాతర్



పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. హెజ్ బొల్లా స్థావరాలే లక్ష్యంగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న సమయంలో ఇరాన్ సైతం రంగప్రవేశం చేసింది. అమెరికా హెచ్చరికలను బేఖాతర్ చేస్తూ క్షిపణి దాడులతో ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడికి దిగింది. ఈ విషయాన్ని వెల్లడించిన ఇజ్రాయెల్ అధికారులు.. తమ దేశ ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా సైరన్ల మోత మోగుతోంది. ఇరాన్ దాదాపు 100 క్షిపణులు ప్రయోగించినట్లు తెలుస్తోంది. టెల్ అవీవ్, జెరూసలేం సమీపంలో వరుస పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు వార్తలు వస్తున్నాయి.

మరోవైపు, ఈ పరిణామాల నడుమే ఇజ్రాయెల్ రాజధానిలో కాల్పులు కలకలం రేపాయి. ఓ వ్యక్తి తుపాకీతో కాల్పులు జరపగా.. పలువురు మృతి చెందినట్లు సమాచారం.

# అమెజాన్ అడవుల్లో భీకర కార్చిచ్చు

### - బ్రెజిల్‌లో 80 శాతం కమ్ముకున్న పొగ

అమెజాన్ అడవుల్లో భీకర కార్చిచ్చు రగులుకొంది. దీని దెబ్బకు 80శాతం బ్రెజిల్లో పొగచూరుకొంది. గత 14 ఏళ్లలో ఏనాడు ఈ స్థాయి కార్చిచ్చులు రాలేదని ఈయూ కోపర్నికస్ అబ్జర్వేటరీ పేర్కొంది. ఓవైపు బ్రెజిల్ తీవ్రమైన కరవుతో ఇబ్బందిపడుతుంటే మరోవైపు ఈ కార్చిచ్చులు పచ్చదనాన్ని దహనం చేస్తున్నాయి. ఇప్పటికే అర్జెంటీనా, బ్రెజిల్, బొలివియా, కొలంబియా, ఈక్వెడార్, పరాగ్వే, పెరూల్లో లక్షల హెక్టార్ల అటవీ భూమి, పొలాలు దహనమైపోయాయి.

భూమిపై అమెజాన్ బేసిన్ అత్యంత తేమ ప్రాంతంగా పేరుంది. కానీ, గత వారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ స్పేస్ రీసెర్చి ఉపగ్రహ చిత్రాల్లో 80శాతం చిత్రాల్లో బ్రెజిల్‌పై పొగచూరుకొని ఉన్నట్లు తేలింది. ఈ పొగ పీలిస్తే రోజు ఐదు సిగరెట్లు తాగినంత ప్రభావం ఆరోగ్యంపై పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో బ్రసిలియాలో అతిపెద్ద ఆస్పత్రులకు చాలామంది రోగులు శ్వాస సంబంధ ఇబ్బందులతో వస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

బ్రసిలియాలో దాదాపు 160 రోజులుగా చుక్క వర్షం పడలేదు. దీంతో ప్రజలు ఫ్యాన్ల వినియోగం పెరిగింది. మరోవైపు ప్రజలు మాస్కులు ధరించాల్సిన పరిస్థితి నెలకొంది. స్విస్ సంస్థ ఐక్యూఎయిర్ గణాంకాల ప్రకారం సావో పాలో ప్రపంచ లోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. ఇక్కడ 40 శాతం ప్రజలకు, రియో డి జనీరో 29 శాతం ప్రజల ఆరోగ్యం ఈ పొగతో ప్రభావితమైందని డాటాపోలా సంస్థ పేర్కొంది.

ఇటీవల కాలంలో అమెజాన్‌లో ఏర్పడిన కార్చిచ్చుల్లో ప్రజల హస్తం ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు. అటవీ భూమిని సాగుకు యోగ్యం చేసేందుకు నిప్పు పెడుతున్నట్లు గుర్తించారు. సోమవారం బ్రెజిల్ పొరుగునున్న బొలీవియాను నేషనల్ డిజాస్టర్‌గా ప్రకటించారు.

# అక్టోబర్ 7 తరహాలో హెజ్‌బొల్లాపై దాడికి సిద్ధమౌతున్న ఇజ్రాయెల్



అక్టోబర్ 7 తరహా దాడులు చేసేందుకు వీలుగా హెజ్‌బొల్లా సన్నాహాలు చేసుకొంటోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఐడీఎఫ్ ప్రతినిధి దానియల్ హగారీ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. దక్షిణ లెబనాన్లో గ్రామాల్లోని ఇళ్లను వాడుకొని దాడులు చేయడానికి సిద్ధమైందన్నారు.

"ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని లెబనాన్ గ్రామాలను దాడులకు అనుగుణంగా సైనిక స్థావరాలుగా హెజ్‌బొల్లా మార్చేసింది. ఇక్కడి పథకానికి 'కాంకర్ ద గలిలీ' అని పేరుపెట్టింది. మా సరిహద్దుల్లో మరోసారి అక్టోబర్ 7 తరహా ఘటనలు జరగనీయం" అని హగారీ పేర్కొన్నారు.

2006లో ఐరాస తీర్మానం 1701 ప్రకారం లిటాని నది దక్షిణ భాగంలో హెజ్‌బొల్లా సైనిక మోహరింపులపై నిషేధం ఉందని హగారీ గుర్తు చేశారు. ఈ ప్రాంతం లెబనాన్ దక్షిణ సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. ఈ తీర్మానం చేసి 18 ఏళ్లు దాటినా హెజ్‌బొల్లా దక్షిణ లెబనాన్‌లో ఆయుధాలతో తిరుగుతోందని విమర్శించారు. లెబనాన్ ప్రభుత్వం, ప్రపంచ ఇప్పటి వరకు హెజ్‌బొల్లాను మా సరిహద్దుల నుంచి దూరంగా పంపలేకపోయాయని చెప్పారు. తమ కోసం ఆ పని తామే చేయక తప్పని పరిస్థితి నెలకొందన్నారు.

నిన్న లెబనాన్ ప్రధాని నజీబ్ మికాతి మాట్లాడుతూ తాము 1701 తీర్మానాన్ని పూర్తిగా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. లెబనాన్ సైన్యాన్ని మాత్రమే లిటాని నది దక్షిణ భాగంలో మోహరిస్తామన్నారు.

**లెబనాన్‌లో అడుగుపెట్టిన 'డివిజన్ 98'**

ఇజ్రాయెల్ సైన్యంలో అత్యంత శక్తిమంతమైన దళాల్లో ఒకటైన 'డివిజన్ 98' పారా ట్రూపర్ కమాండోలు సోమవారం రాత్రి దక్షిణ లెబనాన్ లోకి అడుగుపెట్టారు. దీనికి బ్రిగేడియర్ జనరల్ గయ్లి వి నాయకత్వం వహిస్తున్నారు. ఈ డివిజన్ హమాస్ గుండెకాయ వంటి 'ఖాన్ యూనిస్' ఆధీనంలోకి తెచ్చుకోవడంలో పనిచేసింది. డిసెంబర్ 2023 నుంచి మార్చి 2024 వరకు అక్కడి పోరులో పాల్గొంది.

# రానున్న రోజుల్లో తీవ్ర సవాళ్లు ఎదుర్కోవాలి

### - చైనా పౌరులకు అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హెచ్చరిక



బీజింగ్: తమ దేశం ముందు గడ్డు పరిస్థితులు ఎదుర్కోనుందని చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తీవ్ర సవాళ్లు ఎదురు కానున్నాయని హెచ్చరించారు. భారత్ సహా పొరుగు దేశాలతో పెరుగుతున్న ఉద్రిక్తతలు, అమెరికాతో తీవ్ర పోటీ, ఆర్థికంగా ప్రతికూల గాలుల వీయడం వంటివి ఇందుకు దారితీస్తున్నాయన్నారు. 75 జాతీయ దినోత్సవం సందర్భంగా బీజింగ్‌లోని తియానన్ స్క్వేర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిన్‌పింగ్ ప్రసంగించారు.

"మున్ముందు పరిస్థితులు అంత సాఫీగా ఉండవు. ఎన్నో సమస్యలు, అడ్డంకులు ఎదురుకావచ్చు. తీవ్ర ఒడుదొడుకులు, కఠిన సమయాలు ఉండొచ్చు. ఇటువంటి సమయాల్లో అప్రమత్తంగా ఉంటూ ముందుకెళ్లాలి. కమ్యూనిస్టు పార్టీతోపాటు మొత్తం సైన్యం, అన్ని వర్గాల ప్రజలు కలిసి కట్టుగా ముందుకెళ్లాలి. అప్పుడు ఏ కష్టాలు కూడా చైనీయులను అడ్డుకోలేవు" అని అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. తైవాన్ స్వాతంత్ర్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న ఆయన.. అది తమలో భాగమన్నారు. జలసంధికి ఇరువైపుల ఉన్న ప్రజల మధ్య రక్తసంబంధం ఉందన్నారు.

అంతర్గత సమస్యలు, మందగించిన స్థిరాస్తి మార్కెట్, చైనా ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలపై అమెరికా, ఈయూ అధిక సుంకాలు విధించడం వంటి సవాళ్లను చైనా ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనానికి సంస్కరణల అవసరముందన్నారు.